# చేనేత పారిశ్రామికుల ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్ నెం.(          )

# నిబంధనావళి

**1. పేరు మరియు చిరునామా:**

చేనేత పారిశ్రామికుల సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘం లిమిటెడ్, రి.నెం.............................................1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7వ చట్టము క్రింద, రిజిష్టరు చేయబడినది / రిజిష్టరు చేయబడినదిగా బావించబడినది.

ఈ సంఘము యొక్క చిరునామా:

సంఘం పేరు:.......................................................................................

గ్రామం:.............................................................................................

పోస్టు:.............................................................................................

మం: ..............................................................................................

జిల్లా:....................................................పిన్ కోడ్:....................................

దీని వ్యవహారిక విస్తీర్ణము : గ్రామాలు

1.......................................................2...............................................

3.......................................................4...............................................

గ్రామము / గ్రామములకు, పట్టణము / పట్టణములకు విస్తరింపబడవలెను. దీనిని ఈ ఉపనిబంధనలో "సంఘము" అని క్లుప్తముగా వ్యవహరించవలెను. సంఘముయొక్క చిరునామాలో ఏదేని మార్పు జరిగినయెడల ఆ మార్పు జరిగిన 30 దినములలోగా రిజిస్ట్రారుకు తెలుపవలెను. దానికి అధిక ప్రచారం ఇవ్వవలెను.

సంఘము యొక్క పేరు, రిజిష్టరు నెంబరు, ఫోన్ నెం. చిరునామా కలిగిన బోర్డు సంఘ కార్యలయము వెలుపల స్పష్టముగా కనబడునట్లు ఉంచవలెను.

**2 ఉద్దేశ్యములు :** సహకార సూత్రములు, విలువలు, ప్రాతిపదికగా, స్వయం సహాయం పరస్పర సహాయం ఆధారంగా చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయుటద్వారా 1వ నిబందనలో పేర్కొనబడిన సంఘ వ్యవహారిక విస్తీర్ణములో నివసించు సంఘ సభ్యుల ఆర్ధిక, సాంఘిక, సాంస్కృతిక అవసరాలు, కోరికలు తీర్చుట సంఘముయొక్క ఉద్దేశ్యములైనవి.

**ఈ ఉద్దేశ్యములు నెరవేరుటకు గాను దిగువ కార్యక్రమములను చేపట్టవలెను**

i) సభ్యుల నుండి గాని ప్రభుత్వమునుండి గాని సహకార బ్యాంకుల నుండి గాని వాణిజ్య బ్యాంకుల నుండి గాని లేదా ఇతర ఆర్ధిక సంస్థల నుండి గాని డిపాజిట్లు లేదా రుణములు స్వీకరించుట.

ii) పరిశ్రమకు కావలసియుండు ఉపకరణములు పనిముట్లను కొనుటకు మరియు ఆంధ్రప్రదేశములో నివసించు చేనేత సహకార సంఘ సభ్యులకు రొక్కమునకుగాని, ఆరువునకుగాని వాటిని చిల్లరగా విక్రయించుట.

iii) సభ్యులకు ఋణములు మంజూరుచేయుట.

iv) పరిశ్రమకు సంబంధించిన మేలైన పనిముట్లను కొనుటకు మరియు వాటిని ఉమ్మడిగా సంఘమునందు ఉంచుటకు లేదా అద్దెకు యిచ్చుటకు.

v) సంఘ సభ్యులకు కావలసిన గృహసంబంధమైన, తదితరములైన వస్తువులను సమిష్టిగా కొనుగోలుచేయు విషయములోను, వారి ఉత్పత్తుల అమ్మకము విషయములలోను ఏజంటుగా పనిచేయుట.

vi) నూలు తదితర వస్తువులను కొనుట వాటిని సభ్యులకు అడ్వాన్సుచేయుట, వాటిని సభ్యులు తయారు వస్తువులుగా మార్చి సంఘమునకు ఒప్పచెప్పుట, ఆ విధముగా సభ్యులు వస్తువులను తయారు చేసినందుకుగాను వారికి వేతనాలు యిచ్చుట, మరియు అట్లు తయారుకాబడిన వస్తువులను, సంఘమునకు అత్యధిక లాభదాయకముగా నుండునట్లు అమ్మకపు ఏర్పాట్లుచేయుట.

vii)ఎ) సంఘము యొక్క సభ్యులకు గృహవసతి యేర్పాటుకుగాను కొనుగోలు లేక బహుమతి లేక ఇతరవిధముగా భూములను (కొనుట లేక) సేకరించుట.

బి) సంఘముయొక్క సభ్యులకు నివాసయోగ్యమగు గృహములకు, రోడ్లు, పార్కులు, ఆటస్థలము, పాఠశాలలు, క్రయవిక్రయశాలలు, ఆసుపత్రులు, ఉమ్మడిహాలు, చేనేత ఫ్యాక్టరీ ఆఫీసు, ఆవరణ మొదలగు అవసరమైన సదుపాయములతో (సంఘముయొక్క

సభ్యులకు నివాస గృహములను) నిర్మించుట లేక పునర్నిర్మాణము చేయుటకు (తిరిగి నిర్మించుటకు) బాధ్యత వహించుట.

సి) గృహములుగాని, గృహము కట్టుటకుగల ఖాళీ స్థలములుగాని నివేశనములుగాని, భవనములుగాని, పొందుట లేక రొక్కమునకుగాని లేదా అద్దెకొనుగోలు పద్ధతిపైన అమ్ముట. లేదా తదితర విధములుగా ఖాళీస్థలమునమ్ముట లేదా అద్దెకిచ్చుట లేదా తనఖాకిచ్చుట, మరియు పైన 'ఎ' 'బి' క్లాజులలో సూచింపబడిన ఉద్దేశ్యములు నెరవేర్చుటకుగాను తదితర అన్ని పనులు చేయుట.

viii) ఆంధ్రప్రదేశ్‌లో ఎచ్చోటనైననూ ఎంపోరియంలు రిజిస్ట్రారువారి అనుమతితో తెరచుట (మరియు)

ix) సంఘముయొక్క సాధారణమైన ఉద్దేశ్యములు నెరవేరుటకు అనుకూలమైన తదితరమైన పనులుచేయుటకు సంఘమునకు అధికారము కలదు.

**2. ఎ) సహకార సూత్రములు:**

సహకార సూత్రములు మార్గదర్శకములుగా సంఘాలకు తమ విలువలను కార్యరూపమున అమలుపర్చుటకు తోడ్పడగలవు. అవి:

**i). స్వేచ్ఛాపూర్వక, ఐచ్ఛిక సభ్యత్వం :**

సహకార సంస్థలు స్వచ్ఛంధ సంస్థలు. వాటి సేవలు వినియోగించగోరి సభ్యత్వ భాద్యతలు నిర్వహించదలచిన వారికి లింగ, సాంఘీక, జాతి, రాజకీయ, మత విచక్షణ లేకుండా సభ్యత్వము లభించును.

**ii). సభ్యులచే ప్రజాస్వామ్య నియంత్రణ:**

సహకార సంస్థలు సభ్యులచే నిర్వహించబడే ప్రజాస్వామ్య సంస్థలు. విధానాల రూపకల్పన నిర్ణయాలు తీసుకొనుటలో సభ్యులు చురుకుగా పాల్గొనాలి. ప్రతినిధులుగా ఎంపికైన పురుషులు, మహిళలు సభ్యులకు పూర్తిగా జవాబుదారీగా యుండాలి. ప్రాథమిక సహకార సంఘాల్లో సభ్యులందరికి సమాన (ఒకవ్యక్తికి ఒక ఓటు) ఓటింగ్ హక్కు వుంటుంది. ఇతర స్థాయిల్లోని సహకార సంస్థలు కూడా ప్రజాస్వామ్య ప్రాతిపదికపైనే నిర్వహించాలి.

**iii). సభ్యుల ఆర్థిక భాగస్వామ్యము**

సహకార సంస్థల మూలధనము సభ్యులచే న్యాయ సమ్మతంగా చెల్లించబడి ప్రజాస్వామ్య ప్రాతిపధికపై నిర్వహించబడుతుంది. సభ్యులు వారి సభ్యత్వం పొందేందుకు చెల్లించాల్సిన వాటా ధనంపై సాధారణంగా (ఏదైనా) పరిమిత వడ్డీ వుంటుంది. వారు క్రింద పేర్కొన్న వాటికి ఏదానికైనా సంఘం ఆర్జించిన మిగులును కేటాయిస్తారు.

- వారి సంఘాభి వృద్ధికి కేటాయించడం.
- సంఘంతో సభ్యులు చేసిన వ్యాపార నిష్పత్తిలో ఫలితాలను పంచండం.
- సభ్యులామోదించిన ఇతర కార్యక్రమాలకు మద్ధతునివ్వడం.

**iv). స్వతంత్రప్రతిపత్తి మరియు స్వేచ్ఛ :**

సహకార సంస్థలు స్వతంత్రప్రతిపత్తి కలిగిన, స్వయం పోషక సంస్థలు. అవి వాటి సభ్యులచే నిర్వహించబడతాయి. సహకార సంస్థలు ఇతర సంస్థలతోగాని, ప్రభుత్వంతోగాని ఏదైనా ఒడంబడిక ఏర్పరచుకున్నపుడు లేదా ఇతర మార్గాలద్వారా మూలధనాన్ని సమీకరించుకున్నపుడుగాని వాటి సభ్యుల ప్రజాస్వామ్య నియంత్రణకు, సంఘస్వతంత్రప్రతిపత్తికి భంగమువాటిల్లని రీతిలో ఒప్పందం కుదుర్చుకొనాలి.

**v) విద్య,శిక్షణ మరియు సమాచారము :**

సహకార సంస్థలు తమ అభివృద్ధికి తోడ్పడేందుకు సభ్యులు, వారిచే ఎన్నికైన ప్రతినిధులు, మేనేజర్‌లు మరి ఇతర ఉద్యోగులకు శిక్షణలందజేస్తాయి. సహకార స్వభావం, ప్రయోజనాల గురించి సామాన్యప్రజలకు ముఖ్యంగా యువకులు, ప్రభావితం జేయు నాయకులకు తెలియజేస్తాయి.

**vi). సహకారసంఘాల మధ్య సహకారము :**

సహకారసంస్థలు తమ సభ్యులకు సమర్ధవంతమైన సేవలందించేందుకు, సహకారోద్యమాన్ని పటిష్టపరిచేందుకు స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ వ్యవస్తలద్వారా కలిసికట్టుగా పని చేయాలి.

**vii). సమాజ శ్రేయస్సు :**

సహకార సంఘాలు సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా వారిసమాజాల నిరంతరాభివృద్ధికి కృషి చేస్తాయి.

**సహకారవిలువలు :**

సహకార సంఘాలు స్వయం సహాయం, స్వబాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం, సమత, ఏకీభావం, అనే విలువలపై మరియు నైతిక విలువలైన నిజాయితీ, నిష్కపటం, సాంఘిక బాధ్యత, పరోపకారం ఆధారంగా పనిచేయాలి.

**2 బి) నిర్వచనములు :**

**i) సహకార సంఘం:** వ్యక్తులు ఐచ్ఛికంగా, స్వపర ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక అవసరాలు, కోరికల సాధనల కోసం ఏర్పాటుచేసుకున్న ఉమ్మడి యాజమాన్యం, ప్రజాస్వామ్యనిర్వహణ కలిగిన స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థయే సహకార సంస్థ.

**ii) చట్టము (ఆక్టు) :** అనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 అని అర్థము.

**iii) రూల్స్:** అనగా సహకార సంఘముల చట్టము క్రింద చేయబడిన నియమావళి అని అర్థము.

**iv) రిజిస్ట్రారు:** అనగా సెక్షన్-3 (1) క్రింద నియుక్తులైన సహకార సంఘముల రిజిస్ట్రారు అని అర్థము. మరియు ఈ చట్టము క్రింద రిజిస్ట్రారుకు గల అధికారములన్నియూగాని లేక అందు ఏదైనగాని ఇవ్వబడిన ఇతర వ్యక్తిగూడ రిజిస్ట్రారు అని అర్థము. (చేనేత జౌళీశాఖకు సంబంధించి, కమీషనర్, డైరెక్టర్ ఆఫ్ హ్యాండ్‌లూమ్స్ & టెక్స్‌టైల్స్ గారు రిజిస్ట్రారుగా పరిగణింపబడుదురు)

**v) సహకార సంవత్సరం:** అనగా ఏ సంవత్సరమునందైనా ఏప్రిల్ మొదటి తేదీన ప్రారంభమై తరువాత సంవత్సరం మార్చి 31 తేదీతో అంతమగు కాలపరిమితి అని అర్థము.

**vi) డివిడెండ్ :** అనగా సంఘ సభ్యులకు వారివారి వాటా మూలధనము దామాషాలో పంచిపెట్టబడే లాభముల వాటా అని అర్థము.

**vii) రిబేటు (ప్రతిఫలం లేదా ప్యాట్రానేజ్ డివిడెండ్):** అనగా సంఘ సభ్యులను ప్రతివారు సంఘముతో ఎంత వ్యాపారము చేయుదురో ఆ వ్యాపారపు దామాషాలో పంచిపెట్టబడు లాభముల వాటా అని అర్థము.

**viii) వర్కింగ్ క్యాపిటల్ (వ్యాపార, వ్యవహార పెట్టుబడి ధనము):** అనగా లాభముల నుండి కేటాయించబడిన రిజర్వు ఫండు మరియు ఇతర రిజర్వుల నుండి, బిల్డింగులు మరియు ఇతర నిల్వ ఆస్థులలోను పెట్టుబడి పెట్టక మిగిలియున్న భాగము, సంఘ సభ్యులచే చెల్లింపబడిన వాటా ధనము, సంఘముచే స్వీకరించబడిన అప్పులు, డిపాజిట్లు మరియు సంఘముచే జారీచేయబడిన డిబెంచర్లు.

**ix) గ్రాస్ ప్రాఫిట్ (స్థూల లాభము):** అనగా పన్నులు, ఏర్పాట్లు, తరుగుదల మరియు నిర్వహణ వ్యయము తీసివేయకముందువున్న లాభము అని అర్థము. (ఉత్పత్తి సంస్థలకు వర్తించు నిర్వచనము).

**x) ఓన్డ్ క్యాపిటల్ (స్వంత పెట్టుబడి) :** అనగా వాటా ధనము క్రింద చెల్లించిన పెట్టుబడి, క్షేమనిధి, మరియు లాభముల నుండి ఏర్పాటుచేయబడి రిజిస్ట్రారు యొక్క పూర్వానుమతి లేనిదే తిరిగి తీసుకొనుటకు వీలులేని ఏదేని ఇతర నిధులు అని అర్థము.

**xi) డిఫాల్ట్ (అపరాధము):** అనగా సంఘం లేదా సభ్యుడు ఇతర వ్యక్తి సంఘానికి పెట్టుబడి పెట్టుచున్న బ్యాంకునకు లేదా ఇతర సంఘానికి అప్పును లేదా బాకీ పడిన ఏదైన ఇతర మొత్తాన్ని నిర్ణయించిన కాలములోపల సంఘానికి ఇవ్వకపోవుట లేదా నిబందనావళిలో నిర్ణయించిన కాలములో ఏదైన ఇతర విధిని నెరవేర్చకపోవుట అని అర్థము.

**xii) డిఫాల్టర్ (అపరాధి) :** అనగా తప్పుచేసిన సంఘ సభ్యుడు లేదా ఎవరైన వ్యక్తి అని అర్థము. అయితే రూల్స్‌ననుసరించి సంఘమునకు చెల్లించవలసిన మొత్తమును గడువు తేదీనుండి మూడు మాసముల లోపు చెల్లించని బకాయిదారున్ని డిఫాల్టర్ అంటారు.

**xiii) కమిటి :** అనగా ఏ పేరుతోనైనా వ్యవహరించినప్పటికి సంఘ వ్యవహారముల నిర్వహణ అప్పగించబడిన సంఘపాలక వర్గము అని అర్థము.

**xiv) ఆఫీసర్** (అధికారి) : అనగా సంఘమందు ఏ పదవికైనగాని నిబందనావళి ననుసరించి ఎన్నుకోబడిన లేదా నియమించబడిన వ్యక్తి, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, చైర్మన్, కార్యదర్శి, సహాయకార్యదర్శి, కోశాధికారి, మేనేజరు, కమిటి సభ్యుడు, లిక్విడేటరు లేదా సంఘ వ్యవహారముల విషయములో సూచనలిచ్చుటకు ఈ చట్టము, నియమావళి లేదా నిబంధనావళి క్రింద ఎన్నుకోబడిన లేదా నియమింపబడిన ఇతర వ్యక్తి చేరును.

**xv) మండలి:** అనగా చట్టములోని సెక్షన్ 30 'ఎ' క్రింద ఏర్పాటుచేయబడిన పర్యవేక్షక మండలి అని అర్థము.

**3. సభ్యుని బాధ్యత :**

సంఘముయొక్క సభ్యుల బాధ్యత వారు తీసుకొనియుండు వాటా ధనమునకు పరిమితమై యుండును.

**4. వాటా ధనము:**

సంఘము యొక్క ఆధీకృత వాటా ధనము వాటా ఒక్కంటికి రూ॥ 100/- చొప్పున మొత్తము వాటాలు.................................................. పై మొత్తము రూ॥..........................................లుగా ఉండును. వాటాలు కేటాయింపబడిన తర్వాత వాటా ధనమునంతయు ఒకేసారి చెల్లించవలయును.

**5. సభ్యత్వమునకు అర్హత:**

వయస్సులో మెజారిటి పొందినట్టి చేనేత బట్టల తయారీ మరియు అనుబంధ పనులు అనగా పట్టుడు, చుట్టుడు (వైండింగ్) వార్పింగ్ వృత్తిగా గల కాంట్రాక్టు చేయుటకు తగినట్టి స్వస్థత చిత్తము కలిగియున్నట్టి సంఘము యొక్క కార్యక్రమములు నిర్వహింపబడుచున్న ప్రాంతములో నివసించునట్టి ఏ చేనేత పారిశ్రామికుడుగాని లేక పై అనుబంధ పనులు చేయునట్టి వ్యక్తులుగాని సంఘములో సభ్యునిగా చేర్చు కొనబడుటకు అర్హమై యుండవలెను.

ఇదివరకే చేర్చుకొనబడిన'బి' తరగతి సభ్యులు, నామమాత్రపు లేక సహ సభ్యులు సభ్యత్వ అర్హతలు కలిగియున్నచో వారందరిని సభ్యులుగా చేర్చుకొనవచ్చును. వారు సభ్యత్వమునకు సంబంధించిన నిబంధనలను సంతృప్తిపర్చవలెను. సభ్యత్వము పొందని ఎవరేని నామమాత్రపు లేదా సహ సభ్యుడు ఏవేని ప్రయోజనములు సంఘము ద్వారా పొందుతున్న లేదా ఏదేని బాధ్యతను కల్గియున్న అట్టి వ్యక్తి తన పట్లయున్న బాధ్యతలను పూర్తిగా తీర్చునంతవరకు ఈ చట్టములోని నియమనిబంధనలకు సభ్యుడు కానప్పటికి లోబడియుండవలెను.

మెజారిటీ వయసురాని ఏవ్యక్తినైనను ప్రస్తుతము అమలులోనున్న ఏదేని శాసనములు మైనర్‌కు వర్తించదగు నిబంధనల క్రింద అట్టి ఆంక్షలకు, పరిమితులకు లోబడి సభ్యునిగా చేర్చుకొనవచ్చును. తనఖా దస్తావేజులు లేక పత్రములు సంఘము పేర వ్రాయునపుడు కూడా సంతకము చేయుటకు అర్హత కలిగియుండును.

సభ్యులకు రుణములు లేక ఇతర సేవలు అందించగలిగిన సందర్భములలోనే మహాజన సభ సభ్యులను చేర్చుకొనవలెను.

**6. సభ్యత్వమునకు దరఖాస్తు :**

ఎ) సంఘముచే అందుకొరకు ఏర్పడిన ఫారము ఏదైన ఉన్న యెడల ఆఫారములో సంఘ కార్యదర్శి పేర సభ్యుడుగా చేర్చుకొనబడుటకును, వాటా కేటాయింపబడుటకును దరఖాస్తు చేసుకొనవలెను. అట్టి దరఖాస్తు దారు తాను యిదివరకే తదితర సంఘ, లేక సంఘములలోసభ్యుడు అయివున్నచో, ఆసంఘము లేక సంఘముల పేర్లు, సభ్యత్వము పొందిన తేదీ తనకుగల వాటా ధనము మున్నగు సమాచారమును వ్రాతమూలకముగా తెలియజేయవలెను. మరియు అట్టి తదితర సంఘము లేక సంఘములద్వారా తాను ఈ దరఖాస్తు తేదీ నాటికి తాను పొందియుండిన సేవా, సౌకర్యముల వివరములను కూడా ప్రకటించ వలెను.

అట్టి ప్రతీ దరఖాస్తు మహాజన సభచే పరిష్కరింపబడవలెను. అట్లు సంఘములో సభ్యత్వమునకు అనుమతి యిచ్చుటకుగాని కారణములు తెల్పుచూ నిరాకరించుటకుగాని వారికి అధికారము కలదు. మహాజన సభ సభ్యత్వమును నిరాకరించుటకు నిశ్చయించినచో ఆ విధముగా నిరాకరించుటకుగల కారణములను రికార్డు చేయవలెను.

సభ్యత్వము నిరాకరింపబడిన సందర్భములో అట్టి నిర్ణయమును అందుకుగల కారణములతోసహ నిర్ణయింపబడిన తేదీనుండి 15 రోజులలోగాని, సభ్యత్వమునకు ధరఖాస్తు పెట్టిన తేదీనుండి 60 రోజులలోగాని, ఇందులో ఏ తేదీ ముందువచ్చునో ఆ తేదీకి అట్టి దరఖాస్తుదారునకు నిరాకరణ నిర్ణయమును తెలియపర్చవలెను.

సభ్యత్వము పొందిన ప్రతివ్యక్తియొక్క పేరును అట్టి వ్యక్తిని చేర్చుకొనుటకు తీర్మానించిన తేదీ నుండి ముప్పది దినములలోగా కార్యదర్శి సంఘ ప్రవేశ పుస్తకములో నమోదు చేయవలెను.

సభ్యత్వము పొందిన వ్యక్తికి ఫోటో గుర్తింపు కార్డును జారీచేయవలెను.

(బి) సభ్యత్వమునకు నిరాకరణ నిర్ణయము దరఖాస్తుదారునకు పంపిన తేదీనుండి అరువది దినములలోగా అట్టి నిర్ణయముపై చట్టములో 76వ విభాగము క్రింద అతడు ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకొనవచ్చును.

**6 ఎ) సభ్యుని యొక్క హక్కులు:**

1) సంఘము కల్పించు సౌకర్యములు, సేవలు పొందు హక్కు.

2) అర్హతలు కలిగియున్నచో ఓటు చేయు హక్కు.

3) సంఘ నిబంధనావళిని, అంతకు పూర్వము ఆఖరుగా ఆడిట్ చేయబడిన వార్షిక ఆస్థి అప్పుల పట్టిక, లాభనష్టాల ఖాతా, వర్తకపు ఖాతా, సభ్యుల జాబితా సంఘ కార్యాలయములో సభమైన వేలలయందు ఉచితంగా చూసుకొను హక్కు.

4) తనకు సంబందించిన లావాదేవీలు వ్రాయబడినట్టి పుస్తకముల మరియు రికార్డు భాగముల తనిఖీ చేయు హక్కు.

5) నిర్ణయింపబడిన రుసుము చెల్లించి లిఖిత పూర్వకంగా కోరిన మీదట పైన తెల్పిన ఏదేని పత్రముల నఖలు గాని లేదా సంఘములో తనకు సంబంధించిన లావాదేవీల భాగముల నఖల్లను గాని అట్టి రుసుము చెల్లించిన తేదీ నుండి 30 రోజుల లోపు పొందే హక్కు.

**7. సభ్యత్వమును పొందుటకు సంబంధించిన అనర్హతలు :**

**ఒకవ్యక్తి:-**

i) దివాలాదారునిగా నిర్ణయింపబడుటకు దరఖాస్తు పెట్టుకొని యున్నచో లేక విడుదల కాని దివాలాదారు అయినచో, లేదా

ii) ఏదేని నీతిబాహ్యత నేరమునకు శిక్షింపబడి అట్టి శిక్ష రద్దుకాకుండా ఉండి మరియు శిక్ష గడువు అంతమైన తేదీనుండి మూడు సంవత్సరముల కాలము గడిచియుండకపోయినచో, లేదా

iii) సంఘము లేక దాని ఆర్థిక సహాయముచేయు బ్యాంకులో వేతనము తీసుకుంటున్న ఉద్యోగిగా ఉన్నచో, లేదా

iv) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము (1964 లో 7 చట్టము) క్రింద సభ్యత్వమునుండి బహిష్కరింపబడి, అట్టి బహిష్కరణ జరిగిన తేదీ నుండి ఒక సంవత్సర కాలము గడిచి యుండకపోయినచో

v) చేనేత వస్త్ర ఉత్పత్తిదారుడు మరియు క్రయవిక్రయ వ్యాపారస్తుడు లేక సదరు చేనేత వస్త్ర పరిశ్రమకు సంబందించిన వ్యాపారస్తుడు అయినచో

vi) బైలా నెం.12లో పేర్కొనిన విధముగా ఒక సంవత్సరములో సభ్యుడు కనీస వ్యాపారమును నిర్వహించుటలో లేక కనీస సేవలను లేక సౌకర్యములను పొందుటలో విఫలుడైన యెడల లేక

vii) రెండు సంవత్సరాలలో వరుసగా రెండు సర్వసభ్యసమావేశములకు సెలవు తీసుకోకుండ గైరాజరైన లేక

viii) తనకు సంబంధించిన సమాచారము ఏదేని సంఘమునకు అందించుటలో విఫలమైన యెడల

**సభ్యుడుగా చేర్చుకొనబడుటకు మరియు ఉండుటకు అనర్హుడు.**

**7 ఎ) అనర్హత పొందిన సభ్యుని తొలగించు విధానము:**

ఎవరేని వ్యక్తి సభ్యునిగా చేర్చుకొనుబడుటకు అర్హతలేనప్పటికిని సభ్యుడిగా చేర్చుకొనబడినప్పుడు పై అనర్హతలుండి సభ్యుడిగా కొనసాగుచున్న యెడల అతనిని మహాజన సభ తనంతతానుగా గాని లేక సంఘము యొక్క ఎవరేని సభ్యుడు లేదా ఫెడరల్ సంఘము లేక ఫైనాన్సింగ్ బ్యాంకు చేసిన విన్నపముపై గాని తొలగించవలెను.

అయితే ఈ నిబంధన క్రింద ఏ సభ్యుడైనను ప్రతిపాదిత చర్యపై విన్నపము చేసుకొనుటకు అతనికి అవకాశము ఇచ్చిననే తప్ప అతనిని తొలగించరాదు. సభ్యుని తొలగించు తీర్మాణపు ప్రతిని అట్టి వ్యక్తికి అందజేయవలెను. మరియు అట్లు అందజేయబడిన మీదట అతడు ఆ సంఘ సభ్యుడిగా వుండుట విరమించినట్లు భావించవలెను.

**8. వాటాల గరిష్ఠ పరిమితి - ప్రవేశ రుసుము:**

ప్రతి సభ్యుడు కనీసము ఒక వాటాను తీసుకొనవలెను. అయితే ఏ సభ్యుడును పదింట ఒక వంతు (1/10) వాటాలకంటె ఎక్కువగా తీసుకొనకూడదు. వాటాలు తీసుకొను కాలమందు ప్రతి సభ్యుడును, తీసుకొను వాటా ఒక్కంటికి రూ.1-00 చొప్పున ప్రవేశ రుసుము చెల్లించవలెను, కాని యే ఒక్క సభ్యుడైననూ తనకుగల వాటాలన్నిటి మీద చెల్లించిన ప్రవేశ రుసుము మొత్తము రూ.50-00లు మించకూడదు. నామనిర్దేశ్యము చేయబడిన వారిచేగాని, చనిపోయిన సభ్యులయొక్క వారసులచేగాని, నామనిర్దేశ్యము చేయుటద్వారా గాని వారసత్వరీతినిగాని వాటా హక్కును కోరినప్పుడు వారు ప్రవేశరుసుమును చెల్లించనవసరము లేదు.

**9. వాటా ధృవపత్రము :**

ఎ) వాటాధనము పూర్తిగా సంఘమునకు చెల్లించిన పిమ్మట ప్రతి సభ్యునకు తాను తీసుకున్న వాటాలకు సంఘము అధ్యక్షులు మరియు కార్యదర్శిచే సంతకము చేయబడి సంఘము ముద్ర (సీలు) తో ఒక ధృవపత్రమును ప్రతి సభ్యునకు సంఘము జారీచేయవలెను.

బి) ధృవపత్రము పోయిన లేక పాడైపోయిన సందర్భములో అట్టి నిజపరిస్థితులను డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటివారు అందుకు అవసరమైనవి తాము హామీయిచ్చిన పద్ధతులలో బహిరంగముగా వెల్లడి పరచిన పిమ్మట ధృవపత్రము నకలు ప్రతిని జారిచేయవచ్చును. అందుకు ఏదేని అక్షేపణ వచ్చిన సందర్భములో, దానిని డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటి వారికి నివేదించవలడవలెను. ఈ విషయములో వారి నిర్ణయములే అంతిమమైయుండవలెను. ఏదేని ధృవపత్రము చిరిగిపోవుటకుగాని లేక పాడయిపోవుటకుగాని సంభవించిన సందర్భములో, అట్టి చిరిగిపోయిన లేక పాడయిపోయిన ధృవపత్రమును స్వాధీనపరచుకొని, దానిని రద్దుపరచినట్లు ఉత్తర్వు చేయవచ్చును. దానికి బదులుగా నకలు ధృవపత్రమును జారిచేయవచ్చును. ఈ ఉపనిబంధన ప్రకారము జారిచేయబడిన ప్రతి నకలు ధృవపత్రము ఒక్కింటికి రూ............................./- లు వసూలు చేయబడవలెను.

**10. సభ్యునియొక్క వాటాలు లేదా హక్కు బదిలి:**

i) ఎవరేని సభ్యుడు తన వాటాను హక్కును బదిలీచేయునపుడు అట్టి బదిలి ఏదిగాని:

ఎ) ఒక సహకార సంవత్సరమునకు తక్కువ కాకుండా ఉండునంతకాలము అట్టి వాటా లేదా హక్కును ఆ సభ్యుడు కలిగియున్ననే తప్ప మరియు

బి) బదిలీ సంఘముయొక్క సభ్యునకు చేసిననే తప్ప, అనుమతించరాదు.

ii) **అట్టి బదిలీ**

ఎ) మహాజన సభచే అనుమతి పొందిననే తప్ప

బి) అట్టి బదిలీ చేయబడిన వారి పేరు, వాటాల బదిలీ రిజిష్టరులో నమోదు చేయబడిననేతప్ప చెల్లుబడికాదు.

**గమనిక:** వాటా ధృవపత్రముపై అట్టి బదిలీనంగీకరించుచూ వ్రాయబడిన సమ్మతి లేఖనము అధ్యక్షుడు మరియు కార్యదర్శి లేక ఇందుకుగాను డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీచే అధికారము ఇవ్వబడిన ఏ ఇతర అధికారిచేగాని సంతకము చేయబడవలెను.

**11. వాటాలను వాపసు తీసికొనుట:**

i) ఏ సభ్యుడును తాను సంఘములో పొందియుండు వాటాలేమియును వాపసు తీసుకొనుటగానీ, లేక సంఘమునుండి తన సభ్యత్వమునకు రాజీనామా చేయుటగానీ సభ్యత్వము పొందిన నాటినుండి 1 సంవత్సరము లోపుల చేయరాదు. అయితే ఆ కాలము గడచిన తరవాత డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీయొక్క అనుమతి పొంది ఆ సభ్యుడు ఏవేని తన వాటాలను వాపసు తీసివేసికొనుటగాని లేక సంఘమునుండి తన సభ్యత్వమునకు రాజీనామా చేయుటగాని చేయవచ్చును. అయితే:

1. సంఘమునకు ఆ సభ్యులనుండి అప్పులుగాని లేక ఏదేని మొత్తములు బాకీ యుండరాదు.
2. సంఘములో ఆ సభ్యుడు జామీనువుండి యిప్పించిన అప్పులు బాకీ ఉండరాదు.

ఒక సభ్యుడు తన సభ్యత్వమునకు రాజీనామా చేయునపుడు రాజీనామా పత్రమును సంఘముయొక్క కార్యదర్శి పేర రిజిష్టరు పోస్టులో పంపవలెను లేదా కార్యదర్శికి అందజేసి రశీదు పొందవలెను. మరియు ఆ పత్రము పాలకవర్గము ఆమోదించిన తేదీనుండి సదరు రాజీనామా అమలులోకి వచ్చును. వాపసు తీసుకొనుటకు అనుమతి యిచ్చిన వాటాల ధనమునుగాని, సభ్యత్వమునకు రాజీనామా యిచ్చిన సభ్యుని యొక్క వాటా ధనమునుగాని, డివిడెండ్ యేదైన ప్రకటించిన యెడల దానితోసహ అతనికి చెల్లించవలయును. ఏ ఒక్క సంవత్సరములోనైననూ తీసుకొన్న లేక వాపసు చేయు షేరుధనపు మొత్తము గత మార్చి 31 తేదీన చెల్లించబడి నిలువయున్న షేరు ధనము మొత్తములో పదింట ఒకవంతుకు (1/10) వంతుకు మించి యుండకూడదు.

ఈ పరిమితి 11(ii)వ, 13వ, 16వ, ఉపనిబంధనలను అనుసరించి చేయబడిన అన్ని వాటాధన చెల్లింపులు తప్పమిగిలిన అన్ని తిరిగి చెల్లింపులకు వర్తించును.

**11** ii) **సంఘ** కార్యకలాపముల నిర్వహణ ప్రాంతములో కాపురము మానివెలుపలకు వెళ్ళియుండుటచేతగాని, మరియేదేని యితర కారణములచేతగాని ఒక సభ్యుడు తన సభ్యత్వమునకు అనర్హుడైనప్పుడు, మహాజన సభ అట్టివారి పేరును సభ్యుల పట్టీనుండి తొలగించి ఆ సభ్యుడు అసలు బాకీ దారుగాగానీ, జామీను దారుగాగాని వున్న అప్పుల మొత్తము ఏమైన సంఘమునకు బాకీయున్న యెడల వాటిని మినహాయించుకొని అట్టి సభ్యుడు చెల్లించియుండు వాటా ధనమును, డివిడెండు ఏదేనియు ప్రకటించిన యెడల దానితో సహా న్యాయ సమ్మతమైన గడువులోగా అతనికి చెల్లించవలెను.

**12. సభ్యులచే కనీస వ్యాపారం, సేవలు, సౌకర్యములు :**

ప్రతి సభ్యుడు ఒక సంవత్సరములో ఈ క్రింది విధమైన కనీస వ్యాపారమును నిర్వహించవలెను లేక కనీస సేవలు లేక కనీస సౌకర్యములు పొందవలెను.

i) కనీసం రూ......................ల విలువైన వస్త్రముల ఉత్పత్తి చేయవలెను లేక

ii) కనీసంము రూ. ..................లకు తగ్గని నేత కూళ్ళు/మార్పిడి ఖర్చులు పొందియుండవలెను లేదా పనిచేసియుండవలెను.

iii) కనీసము రూ. ......................లకు తగ్గని పట్టుడు కూళ్ళు, చుట్టుడు కూళ్ళు, వార్పింగ్ కూళ్ళు లేదా ఇతర అనుబంధ కూళ్ళు పొందియుండవలెను, పనిచేసియుండవలెను.

**13. నామ నిర్దేశము :**

1. ఒక సభ్యుడు చనిపోయిన కారణములచేత ఆయన సభ్యత్వం కోల్పోవును.
2. 

ఎ) సంఘములో ప్రతి సభ్యుడూ, తాను చనిపోయిన సందర్భములో సంఘములో తనకుండు భాగమును లేక ప్రయోజనమును తన తరువాత పొందుటకు మరి ఏ వ్యక్తి లేక వ్యక్తులనైననూ పేర్కొనుచూ నామ నిర్దేశము చేయవచ్చును. సదరు నామ నిర్దేశపత్రములో పేర్కొనుచూ నియమింపబడిన అట్టి వ్యక్తి లేక వ్యక్తులకు, సభ్యుడు చనిపోయిన

సందర్భములో అతని వాటా ధనము లేక సంఘముయొక్క లాభములలోగాని, ఆస్తులలోగాని తనకు గల ప్రయోజనము లేక సంఘమునుండి తనకు రావలసిన తదితర పైకములను సంఘము చెల్లించవలెను. ఆ విధముగా నామనిర్దేశము చేయబడు వ్యక్తులు, సభ్యుని వాటాల సంఖ్యకు మించియుండరాదు. సభ్యుడు ఒకరికన్న ఎక్కువమంది వ్యక్తులచే నామనిర్దేశం చేయబడు వ్యక్తులు, సభ్యుని వాటాల సంఖ్యకు మించియుండరాదు. సభ్యుడు ఒకరికన్న ఎక్కువమంది వ్యక్తులను నామనిర్దేశం చేయునప్పుడు, తనకు గల వాటాలలో మొత్తం వాటాలననుసరించి ఏ నామనిర్దేశదారునకు ఎంత సొమ్ము చెల్లింపబడవలెనో, సాధ్యమైనంత వరకు విశదీకరించవలెను.

బి) సభ్యునిచే చేయబడిన ఒక నామనిర్దేశము, లేక అందలి మార్పు లేదా ఉపసంహరణ చెల్లుబడి కాదు. మరియు సభ్యుడు చనిపోయిన సందర్భములో ఈ దిగువ షరతులకు లోబడిగాని అమలు కాబడదు.

1) ఆ నామనిర్దేశము కనీసము ఇద్దరు సాక్షుల సమక్షమున సభ్యునిచే సంతకము చేయబడి వ్రాతమూలకంగా ఉండవలెను మరియు

2) అందుకుగాను సంఘమునందు వుంచబడిన పుస్తకములో సదరు నామనిర్దేశము నమోదు చేయబడవలెను.

3) నిబంధనలననుసరించి, సంఘ సభ్యత్వమునకు అర్హతగల ఎవ్వరిని సభ్యుడు నామనిర్దేశము చేయని సందర్భములో సంఘము ఆ సభ్యుడు చనిపోయిన, మరణించిన ఆ సభ్యుని వాటా ధనమును అతని వారసునకు లేక చట్టబద్దమైన ప్రతినిధికి చెల్లించుటకు హక్కులనుగాని, అభ్యంతరములుగాని కోరుచు సంఘము ఆఫీసునందు ప్రదర్శింపబడిన నోటీసుద్వారా, సదరు నోటీసులో విశదీకరింపబడిన గడువుకాలంలోగా రాబట్టుటకు ఆహ్వానించవలయును. ఇందుకుగాను ఏవేని అభ్యంతరములుగాని, హక్కులుగాని వచ్చియున్నచో వాటిని విచారణలోనికి తీసుకొనిన పిమ్మట డైరెక్టర్ల బోర్డు/మేనేజింగ్ కమిటి యిందులకు గాను తాము అవసరమని తలచిన విచారణలు జరిపి, తమ అభిప్రాయము ప్రకారం మరణించిన సభ్యుని యొక్క వారసుడు లేక చట్టబద్దమైన ప్రతినిధి ఎవరైనది నిర్ణయించవలెను. మరియు ఆ విధముగా నిర్ణయింపబడిన వ్యక్తికే మరణించిన సభ్యునియొక్క వాటాధనము లేక సంఘములో గల అతని ప్రయోజనములను చెల్లించుటకు ఉపక్రమించవలెను.

4) మరణించిన సభ్యుని వాటా లేదా హక్కు విలువను లేదా సంఘము నుండి అతనికి రావలసిన తదితర పైకములు చెల్లించు సందర్భములో అట్టి చెల్లింపునకు డైరెక్టర్ల బోర్డు/ మేనేజింగ్ కమిటీ సంఘము యొక్క ఇద్దరు సభ్యుల నుండి సదరు చెల్లింపు పైకముల మేరకు జామీను తీసుకొనవలయును.

**14. గత సభ్యునియొక్క ఆయన యెస్టేటు బాధ్యత:**

ఎ) గత సభ్యుని విషయములో, 3వ నిబంధనలో చెప్పిన ప్రకారము ఆ వ్యక్తి సభ్యుడిగా విరమించుకొనిన తేదీనవున్న సంఘము ఋణములతో అతని బాధ్యత అట్టి తేదీనుండి రెండుసంవత్సరముల కాలపరిమితి వరకు కొనసాగవలెను. 3వ నిబంధనలో వివరించిన విధముగా ఆయన మరణించిన తేదీనవున్న సంఘము ఋణములకు మరణించిన సభ్యుని యెస్టేటుయొక్క బాధ్యత అట్టి తేదీ నుండి రెండు సంవత్సరముల కాలపరిమితి వరకు కొనసాగవలెను.

బి) 14 ఎ ఉపనిబంధనలో ఏమి చెప్పియున్నప్పటికిని 1964, ఆంధ్రప్రదేశ్ సహకార సంఘుల చట్టము 64వ విభాగం క్రింద ఒక సంఘము మూసివేసినప్పుడు ఆ విధముగా సంఘమును మూసివేయవలసినదిగా చేయబడిన అట్టి వుత్తరపు తేదీకి సద్యపూర్వము రెండు సంవత్సరములలోపల సభ్యుడుగా విరమించుకొన్న గత సభ్యునియొక్క బాధ్యత లేదా ఆ కాలపరిమితితో చనిపోయిన సభ్యుని ఎస్టేటుయొక్క బాధ్యత లిక్విడేషను ప్రొసీడింగులు పూర్తియగునంతవరకు కొనసాగవలెను. కాని అట్టి బాధ్యత సభ్యత్వము విరమణ లేదా మరణము సంభవించిన తేదీనవున్న సంఘపు ఋణములకు మాత్రమే పరిమితమై యుండవలెను.

**15. సభ్యునిచే వాటాల కొనుగోలు:**

మహాజన సభ అనుమతిపొంది, సభ్యుడు తానుతీసుకొన్న వాటాలను, 8వ నిబంధనలో చెప్పబడిన పరిమితికి మించకుండ ఎప్పుడైనను ఎక్కువ తీసుకొనవచ్చును.

**16. సభ్యుని బహిష్కరణ:**

1) ఏ సభ్యుడైనను, సంఘమును ఏ విధముగానైనను మోసపుచ్చిన యెడల లేదా సంఘ ప్రయోజనములకు ప్రతికూలముగా ప్రవర్తించిన యెడల లేదా సంఘశ్రేయస్సుకు అతనిని సంఘము నుండి తొలగించవలసిన ఆగత్యము కలిగించునట్లు ఆయన ప్రవర్తనయున్న యెడల, అట్టి సభ్యులకు యీ సందర్భములో ఏదేని విన్నవించుకొనుటకు ఒక అవకాశమును యిచ్చిన పిమ్మట అతనిని

సర్వ సభ్యమండలి సమావేశములో ఆమోదించబడిన తీర్మానము ద్వారా వెడలగొట్ట బడవచ్చును. అయితే యీ సమావేశమునకు మొత్తము సభ్యులలో నాల్గింట మూడువంతులకు (3/4) తక్కువ కానంతమంది సభ్యులు, పై తీర్మానము, ఆమోదించవలెను. బహిష్కరించబడిన సభ్యులకు సంఘమునుంచి రావలసిన పైకములన్నింటిని, ఆయన సంఘమునకు చెల్లించవలసిన బాకీ ఏదైన ఉన్నయెడల దానిని మినహాయించుకొని, మిగిలిన దానిని చెల్లించివేయవలెను.

**17. సంఘ నిధులు:**

సంఘ నిధులు యీ క్రిందివాటిలో అన్నియుగాని లేదా ఏవేని కొన్నిగాని కలిగియుండవచ్చును.

i) వాటాధనము మరియు త్రిఫ్ట్ డిపాజిట్లు

ii) ప్రవేశ రుసుము మరియు బదిలీ రుసుము

iii) డిపాజిట్లు

iv) ప్రభుత్వ ఋణములు

v) సబ్సిడీలు మరియు గ్రాంట్లు

vi) యితర ఋణములు

అట్టి నిధులను సంఘఉద్ధేశ్యములు నెరవేర్చుటకు వినియోగించవలెను.

**17 ఎ) నిధుల పెట్టుబడి:**

మహాజన సభ తీర్మానముమేరకు వ్యాపారమునకు వెంటనే అవసరములేని నిధులను ఈ క్రింది సంస్థలందు పెట్టుబడి పెట్టవలెను లేదా భద్రపర్చవలెను.

ఎ) పోస్టల్ సేవింగ్ బ్యాంకులలో

బి) 1882 ఇండియన్ ట్రస్ట్ యాక్టు సెక్షన్ 20లో నిర్దేశింపబడిన ఏవేని సెక్యూరిటీలలో

సి) ఏదేని ఇతర సంఘముయొక్క వాటాలు లేక సెక్యూరిటీలలో

డి) ఏదేని జాతీయం చేయబడిన బ్యాంకు లేదా షెడ్యూల్డు బ్యాంకులో

**18. డిపాజిట్లు :**

సభ్యులయొద్దనుండి, డైరెక్టర్లబోర్డు / మేనేజింగు కమిటీవారు తమకు యుక్తమని తోచినట్లు ఎప్పుడైనను డిపాజిట్లను పుచ్చుకొనవచ్చును. అయితే, రిజిస్ట్రారువారి అనుమతి పొందిననే తప్ప సభ్యేతరుల నుండి డిపాజిట్లను స్వీకరించరాదు.

**19. నిర్బంధ పొదుపు డిపాజిట్లు:**

ప్రతిసభ్యుడు ప్రతి సహకార సంవత్సరములో రూ. 200/–లకు తక్కువ గాకుండా సంఘములో పొదుపుచేయవలెను. సదరు పొదుపుపై చెల్లించదగు వడ్డీరేటును సంఘ పాలక వర్గము నిర్ణయించవచ్చును. పై విధంగ వసూలైన పొదుపు మొత్తము సభ్యుడు సంఘమునుండి సభ్యత్వమును విరమించుకొన్నప్పుడు మాత్రమే అతనికి వాపసు చేయవలెను. అయితే దానిపై వడ్డీని సంవత్సరమునకు ఒకసారి సభ్యుడుకి చెల్లించవచ్చును.

**20. డిపాజిట్ల రకములు:**

1. పొదుపు డిపాజిట్లు
2. ఫిక్సడ్ డిపాజిట్లు
3. రికరింగు డిపాజిట్లు

**1) పొదుపు డిపాజిట్లు:**

ప్రతి సభ్యుడు తాను సభ్యుడుగా ఉన్నంతకాలము వేతనముల ద్వారా తాను సంపాదించిన ప్రతి రూపాయలో.................................... చొప్పున చెల్లించవలెను. సభ్యునియొక్క నిధి రూ.........................................లు పూర్తిగానే అతని వాటాధనమునకు జమకట్టవలెను. సభ్యునియొక్క వాటా ధనము 8వ నిబంధనలో నిర్ణయించిన పరిమితి పూర్తి అయిన యెడల సదరు పొదుపునిధి సభ్యునిచే నియమింపబడు కాలము వరకు అతనియొక్క రికరింగు డిపాజిట్ల ఖాతాకు జమకట్టవలెను. పొదుపునిధి మరియు రికరింగు డిపాజిట్లను సభ్యునినుండి సంఘమునకు రావలసిన బాకీలకు సర్దుబాటు చేయుటకు సంఘమునకు అధికారము కలదు.

**2) ఫిక్సెడ్ డిపాజిట్లు:**

ఒక నిర్ణీతమైన............................పై మొత్తం ఒక నిర్ణీత కాలమునకు ఉంచు డిపాజిటు ఫిక్సెడ్ డిపాజిటు అనబడును.

i) ఫిక్సెడ్ డిపాజిటు..........................రూపాయలకు తక్కువైన మొత్తమైననూ లేదా అందులో గణించగా ఏర్పడు మొత్తమునైననూ ఆరు నెలల కంటె తక్కువైన కాలములోనైననూ స్వీకరింపబడరాదు.

ii) ఫిక్సెడ్ డిపాజిట్లపై, సాధారణముగా రూ. 100లకు సంవత్సరమునకు రూ.......... ............. లకు మించని రేటు చొప్పున వడ్డీ లెక్కకట్టబడును. అయితే నూరు రూపాయలకు తగ్గని ఒక మొత్తమును ఒక సంవత్సర కాలమునకు తగ్గకుండా

డిపాజిటుచేయు ఏ సభ్యునికైననూ, సహకార సంఘమునకైనను, నూటికి సంవత్సరము 1కి రూ...................లకు మించనిరేటు చొప్పున వడ్డీ యివ్వవచ్చును. ఫిక్సెడ్ డిపాజిటుమీద సంవత్సరమున కొకసారిగాని లేక డిపాజిటు చేయబడిన కాలమునందు నిర్ణయింపబడిన ఆయా కాలమునకుగాని వడ్డీ యివ్వవచ్చు.

iii) మొదట నిర్ణయింపబడిన కాలము గడువకముందే ఆరు మాసములకు తక్కువగాని మరికొంత కాలము డిపాజిటు నుంచు నిర్దేశమును గురించి వ్రాతమూలకమైన, నోటీసు సంఘపు ఆఫీసులోనికి వచ్చియుండిననేతప్ప ఎంత కాలమునకు ఆఫిక్సెడ్ డిపాజిట్లు వేయబడినదో ఆ కాలము గడిచిన పిదప ఆ డిపాజిట్టుమీద వడ్డీ లెక్క పెట్టబడదు. మొదట నిర్ణయకాలము గడిచిన తరువాత తిరిగి ఆ డిపాజిట్టును, మరికొంతకాలము యుంచుకొనవలసిన బాధ్యత సంఘమునకు ఏ విదముగను లేదు కాని అట్లు తిరిగి యుంచుకొన నిరాకరించినపుడు, నిరాకరింపబడిన తేదీవరకూ పూర్వపు రేటున వడ్డీ లెక్కపెట్టవలెను.

**3) రికరింగు డిపాజిట్లు:**

ఎవరేని సభ్యుడు ప్రతినెలా రూపాయలు, దానితో గుణించగా ఏర్పడు హెచ్చు మొత్తమునుగాని, దానిలో భాగమునుగాని, 12, 24, 45, 84 లేక 132 మాసములకు సంఘములో డిపాజిటు చేయవచ్చును. అందుపైన చెల్లించు వడ్డీని లెక్కలలో ఖర్చులు వ్రాయవలెను. ప్రతి రికరింగు డిపాజిట్లను తన నెలసరి డిపాజిట్లను తత్సంబంధమైన క్యాలండరు నెల గడువకముందే చెల్లించుచుండవలెను. అట్లు చెల్లించని యెడల నెలకుగాని, అందలి భాగమునకుగాని, బాకీ పడిన ప్రతిఒక రూపాయికి 0-02 పైసలు జరిమానా అతనిచే చెల్లించబడవలెను. ఒక రికరింగు డిపాజిటు 4 నెలల వాయిదాల మొత్తమునకు సమానమగు లేక అంతకంటే ఎక్కువ మొత్తమును బాకీ పెట్టిన యెడల అతని డిపాజిటు లెక్కను వెంటనే ముగింపు చేసి, అతను చెల్లించిన సొమ్మును అతనికి చెల్లించివేయవలెను. సంఘమునకు అట్టి డిపాజిటరు వలన ఏదైనా బాకీ రావలసియున్న యెడల ఆ బాకీక్రింద అతనికి ఈయవలసియుండు మొత్తమంతయుగాని, కొంతగాని జమకట్టుకొనుటకు సంఘమునకు అధికారము కలదు. అట్టి సందర్భములో ఈ నిబందన ప్రకారము విధింపబడిన జరిమానా రద్దుకాబడును. డైరెక్టర్ల బోర్డు వారి అనుమతిని పొందిన ఈ నిబంధనలో పేర్కొనబడిన ఏవిధమైన డిపాజిట్లనైనను ఒకరికరింగు డిపాజిటరు తన రికరింగు డిపాజిట్టును మార్చుకొనుటకు అధికారము కల్గియుండును.

**21. ఇతర ఋణములు:**

ఎ) సభ్యుల నుండిగాని యితరులయొద్దనుండిగాని లేక ప్రభుత్వమునుంచిగాని లేక రిజిస్ట్రారు అనుమతితో 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7వ చట్టము క్రింద రిజిష్టరు అయిన లేక రిజిష్టరు కాబడిన వాటిగా భావింపబడిన సంస్థల యొద్దనుండిగాని డిపాజిటు మూలకముగా కాక యితర విధముగ ఋణములు చేయుటకు డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీవారికి అధికారము కలదు. అయితే అట్లు అప్పు చేసిన మొత్తముమీద చెల్లించవలసిన వడ్డీ యే సందర్భములోగాని, సహకార కేంద్ర బ్యాంకువారి వడ్డీరేటు కంటే మించి యుండరాదు.

బి) సంఘమునకు మరియు సభ్యులకు గృహములు కట్టు నిమిత్తము ప్రభుత్వమునుండి ఋణములు తెచ్చుటకుకూడా డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీ వారికి అధికారము కలదు.

సి) సభ్యుని వాటాధనమును అప్పులుగా వారికి అడ్వాన్సు చేయుటకు ప్రభుత్వము విధించిన షరతుకు లోబడి ప్రభుత్వమునుంచి ఋణములు తెచ్చుటకున్నూ మరియు సభ్యులకు ఇవ్వబడిన అట్టి అప్పులను వారికి చెల్లించవలసిన వేతనములనుండి నెలసరి వాయిదాలలో వసూలు చేయుటకు తగిన యేర్పాట్లు చేయుటకున్నూ కూడా సంఘముయొక్క డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీవారికి అధికారము కలదు.

**22. సంఘ గరిష్ఠ ఋణాధికారము:**

మెంబర్లయొద్ద నుండి గాని, ఇతరులవద్దనుండిగాని, డిపాజిట్ల మూలకముగనైనను, ఇతర విధముగనైనను నింబంధన ప్రకారము అరువుగా కొన్న ముడి వస్తువులు, పనిముట్ల ఖరీదుతో సహా సంఘము చేసిన ఋణము మొత్తము ఏ కాలమందైననూ, చెల్లింపబడిన వాటాధనము, రిజర్వునిధి కలిపిన మొత్తమునకు పదిహేను రెట్లు మించకూడదు.

ఈ ఉపనిబంధనలలో ఏమి చెప్పబడియున్నప్పటికి సంఘ సభ్యులకు గృహ పథకము క్రింద కాలనీ కట్టుటకై ప్రభుత్వము మంజూరుచేయు ఆయా ఋణములు మరియు గ్రాంట్లు సంఘము పొందవచ్చును.

**23. పాలక వర్గము: (మేనేజింగ్ కమిటీ)**

ఎప్పటికప్పుడు సర్వసభ్య మండలివారు చేయు తీర్మానమునకు లోబడి సంఘ వ్యవహారములు నడుపు అధికారం మేనేజింగ్ కమిటీ వారికి చెందియుండును. ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల రూల్స్ 1964 రూల్ 22 ప్రకారము కమిటీలో 9 మంది (8+1)కమిటీ సభ్యులు వుండవలెను. ఇందులో ఇద్దరు స్త్రీలు వుండవలెను.

**24 పాలక వర్గ సభ్యుల పదవీకాల పరిమితి:**

(ప్రభుత్వము సహకార సంఘముల రిజిస్ట్రారుచే నామినేటు చేయబడ్డ సభ్యులు తప్ప) అప్పుడప్పుడు సవరణ చేయబడు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టముయొక్క నియమావళి ననుసరించి సర్వసభ్య మండలివారిచే పాలకవర్గ సభ్యులు ఎన్నుకొనబడవలెను. మేనేజింగు కమిటి, సభ్యుల పదవీకాల పరిమితి ఐదు సంవత్సరముల వరకు ఉండవలెను.

మేనేజింగు కమిటీ సభ్యుల పదవీ కాలము ఎన్నికల అధికారి ఫలితాలు ఫారము XII లో ప్రకటించిన తేదీనుండి లేదా తుది ఫలితాలు ప్రకటించిన తేదీనుండి ప్రారంభమగును. మేనేజింగు కమిటి సభ్యులు అందరూ ఒకేసారి ఏకకాలమందు ఎన్నుకొనబడవలెను. మధ్యకాలములో కమిటలో తటస్థించు కాళీలు, మిగిలియున్న సభ్యులచే కో–ఆప్షన్ (ఆ పాలకవర్గ సభ్యులను తామే ఎన్నుకొను) పద్ధతిలో భర్తీచేయబడవలెను. అట్లు ఖాళీస్థానములలో కో–ఆప్షన్ చేయబడిన సభ్యులు ఎన్నిక కాబడిన సభ్యుల పదవీ కాలము ముగియు తేదీనే తాముకూడా తమ పదవిని విడిచిపెట్టవలెను. మహాజన సభచే తమ సభ్యులనుండి ఎన్నుకోబడిన సంఘ అధ్యక్షునిపై (సంఘ అధ్యక్షునిపై) అవిశ్వాస తీర్మాణము తీసుకరాగూడదు. కానీ ఉపాధ్యక్షునిపై అవిశ్వాస తీర్మాణము అతను పదవీ ఎన్నికైన ఒక సం॥ము తర్వాత మెజారిటీ పాలక వర్గ సభ్యులు తీసుకరావచ్చును. కాని మొత్తము పాలకవర్గ సభ్యుల సంఖ్యలో 2/3 వంతు మంది పాలకవర్గ సభ్యుల అంగీకారము వుంటేనే రిజిస్ట్రారు అట్టి ఉపాధ్యక్షున్ని తొలగించును. పాలకవర్గ సభ్యులలో తటస్థించు భర్తీచేయబడని ఖాళీ స్థానము లేక ఖాళీ స్థానములు గల సందర్భము మాత్రముచేత మేనేజింగు కమిటియొక్క చర్యలు చెల్లుబడనవి కాకూడదు.

సంఘముయొక్క కార్యదర్శికి ఉత్తరమును లేదా రాజీనామా పత్రమును పంపుకొనుచూ మేనేజింగు కమిటి సభ్యుడు ఎవరైననూ, ఎప్పుడైననూ తమ పదవి నుండి రాజీనామా చయవచ్చును. కాని అట్టి రాజీనామా మేనేజింగ్ కమిటీ వారిచే ఆమోదింపబడిన తేదీనుండి మాత్రమే అమలులోకి వచ్చును.

**25. పాలక వర్గసభ్యుల ఎన్నిక :**

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము సెక్షన్ 31 (5) మరియు రూల్ 22 ప్రకారము అధ్యక్షుడు మరియు కమిటీ సభ్యులు మహాజన సభచే ఎన్నుకొనబడుదురు. అయితే ఎన్నికైన కమిటీ సభ్యులు తమలోనుండి ఉపాధ్యక్షున్ని, కార్యదర్శి మరియు కోశాధికారిని ఎన్నుకొనవలెను.

ఈ ఉపనిబంధనలో ఏమి చెప్పియున్నప్పటికి, ఏ సహకార సంఘమునైనను తాను చేసిన నూలు కొనుబడిగాని, బట్టల అమ్మకముగాగాని, ఒక సహకార సంవత్సరములో పదిహేను లక్షల రూపాయలకు మించి యున్నచో వేతనము మీద ఒక కార్యదర్శిని విధిగా నియమించవలెను.

**26. కమిటీ సమావేశములు మరియు కోరము:**

నెలకొక పర్యాయముగాని, అవసరమైనచో ఇంకనూ తరచుగానీ సంఘ వ్యవహారమును జరుపుటకు మేనేజింగు కమిటీ సమావేశము ఆగుచుండవలెను. మేనేజింగు కమిటీ సమావేశము కోరము (కనీస సంఖ్య) 5 గురు అయివుండవలెను. మేనేజింగు కమిటీలో చర్చింపబడు ప్రతి విషయము అధిక ఓట్లతోనే నిర్ణయింపవలెను. ఇరు ప్రక్కల ఓట్ల సంఖ్య సమముగా నుందునపుడు, అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు లేక సమావేశములో అధ్యక్షునిగా వ్యవహరించు ఇతర సభ్యునకు రెండవ లేక కాస్టింగు ఓటు (నిర్నాయక ఓటు) ఉండును. తనకు సంబంధించియుండు ఏ విషయముకాని చర్చింపబడుచున్నపుడు మేనేజింగు కమిటి సమావేశములో దాని సభ్యుడు ఎవరుకాని హాజరుకారాదు. మేనేజింగ్ కమిటి సమావేశ మేర్పరచుటకు చాలినంత వ్యవధిలేక తొందరగా పరిష్కారము చేయవలసిన అత్యవసర విషయములున్నపుడును మరియు మేనేజింగు కమిటీవారు అట్టి పద్ధతిని అనుసరించవలయునని అప్పుడప్పుడు నిర్ణయించిన సందర్భములోను సంఘముయొక్క కేంద్ర కార్యస్థానములో హాజరైయుండు సభ్యులకు కార్యదర్శి కాగితముల సర్క్యులేషన్ ద్వారా పంపి వారి ఉత్తర్వులను పొందవచ్చును. అట్లు సర్క్యులేషన్ ద్వారా తీసుకున్న నిర్ణయములను అటు తరువాత జరుగు మేనేజింగు కమిటి సమావేశములో అంగీకారము నిమిత్తము వుంచవలెను. సర్క్యులేషన్‌లో అభిప్రాయ భేదము వచ్చియున్నచో సదరు విషయము సదరు సర్క్యులేషన్ సమావేశములో పరిష్కారముచేయకుండా మేనేజింగు కమిటీ సమావేశములో పెట్టబడవలెను.

**27. అదియాచన కమిటీ సమావేశము (రిక్విజిషన్ కమిటీ మీటింగ్)**

సంఘము యొక్క కార్యదర్శి ముందుగా అధ్యక్షుని అనుమతిపొంది, మేనేజింగు కమిటీ సమావేశమును ఏర్పరచవలెను. అయినప్పటికి కమిటీ బోర్డుకు చెందిన కనీసము అయిదుగురు సభ్యులనుండిగాని, లేదా సంఘము బాకీపడియున్న ఆర్థిక సహాయము చేయు బ్యాంకునుండిగాని లేదా సంఘము అనుబంధింపబడిన సమాఖ్య సంఘమునుండి గాని లేదా రిజిస్ట్రారునుండి గాని లిఖితపూర్వకమైన అధియాచన అందిన తేదీనుండి 15 దినములలోపల మేనేజింగు కమిటీ సమావేశమును సంఘముయొక్క కార్యదర్శి, అధ్యక్షుని అనుమతిపొంది ఏర్పాటుచేయవలెను. సమావేశపరచుటకు 7 దినములకు ముందుగా (సమావేశపు తేదీకిని, నోటీసు తేదీకిని, మధ్య 7 దినములు వ్యవధి వుండునట్లుగా) నోటీసు యివ్వబడవలెను.

**28. కమిటీ సభ్యుడు సభ్యత్వము కోల్పోవుట - తిరిగి పొందుట:**

మేనేజింగు కమిటీ సభ్యుడు వరుసగా మూడు కమిటీ సమావేశములకు హాజరుకానియెడల అతడు కమిటీ సభ్యత్వమును కోలుపోయినవాడగును. కాని ఆ విధముగా హాజరుకానందులకుగల కారణములను తెలియజేస్తూ, అతనినుండి వచ్చిన లిఖితపూర్వకమైన అధియాచనపై అతనిని తిరిగి ఆ పదవినందుంచబడుటకు కమిటీకి అధికారము కలదు. కాని కమిటీ పదవీకాలములో ఒక పర్యాయమునకు మించి, ఆ విధముగా అతడు తిరిగి ఆ పధవినందుంచబడరాదు.

**29) కమిటీ సభ్యత్వమునకు అనర్హత:** ఏ వ్యక్తిగాని, అతడు/ఆమె

ఎ) సంఘము లేదా దానికి ఆర్థిక సహాయముచేయు బ్యాంకు యొక్క ఉద్యోగికి దగ్గరి బంధువు అయినచో,

**వివరణ:** సంఘ వేతనోద్యోగి భర్త, భార్య, అతనిపై ఆధారపడిన వివాహముకాని కుమార్తెలు మరియు కుమారులు దగ్గరి బందువులుగా నిర్వచింపబడిరి.

బి) మూడు మాసముల కాలపరిమితికి నగదురూపముగా గాని, వస్తురూపముగా గాని సంఘమునకు రావలసిన ఏదైన మొత్తమును చెల్లించకుండవున్న బకాయిదారుడైనచో

సి) ఒక డిక్రి, నిర్ణయము, తీర్పు లేదా ఉత్తరువుకింద చెల్లించవలసిన ఏదైన మొత్తము రాబట్టుకొనవలసిన వ్యక్తి అయినచో,

డి) సంఘములో అమలునందున్న ఏదైన కాంట్రాక్టుతో లేదా సంఘమునకు చేయుచున్న ఏదైనా పనిలో ఏదైనా హితము సంపాదించునెడల,

ఇ) అస్వస్తచితుడై యుండి ఆ అనర్హతను న్యాయస్థానముచే ఆ విధముగా ప్రకటింపబడి యున్నచో, లేదా చెవిటి - మూగ లేక కుష్టువ్యాధి గ్రస్తుడైనచో,

ఎఫ్) సంఘము తరపున లీగల్ ప్రాక్టీషనరుగా నియమింపబడినచో, లేదా సంఘమునకుగాని సంఘ సభ్యునికిగాని ప్రతిముఖముగా లీగల్ ప్రాక్టీషనరుగా నియమించబడినచో,

జి) రిజిస్ట్రారు ఏ వ్యాపారమును సాధారణ లేక ప్రత్యేక ఉత్తర్వు ద్వారా సంఘ లక్ష్యములకు లేక ప్రయోజనములకు విరుద్దమని ప్రకటన చేసినట్టి వ్యాపారము చేయునటువంటి వ్యక్తి.

హెచ్) పౌరహక్కుల సంరక్షణ చట్టము 1955 క్రింద నేరముచేసి జైలు శిక్ష విధింపబడిన వ్యక్తి.

ఐ) నైతిక అపచారము క్రింద క్రిమినల్ కోర్టులో దోషిగా నిర్ధారణ అయిన వ్యక్తిగాని, అయితే అట్టి అనర్హత నిర్ధారణ తేదీనుండి 5 సం॥లు, కారాగార శిక్ష అనుభవిస్తున్న పక్షంలో అట్టి అనుభవించుకాలము పూర్తిఅయిన పక్షంలో, అట్టి అనుభవించిన కాలము పూర్తిఅయిన తర్వాత 5 సం॥ల వరకు ఉంటుంది.

పై అనర్హతలు కల్గిన వ్యక్తి కమిటీ సభ్యుడుగా ఎన్నుకొనబడుటకు మరియు కమిటి సభ్యుడుగా ఉండుటకు అనర్హుడు.

**30. పాలకవర్గము అధికారములు - విధులు:**

ఈ చట్టములోని నిబందనలు, నియమములు, బైలాల మరియు మహాజన సభ తీర్మాణము మేరకు సంఘ పాలక వర్గము ఈ క్రింది అధికారములు, విధులు నిర్వహించవలసి యుండును.

i) సభ్యులను చేర్చుకొనవలసినదిగా మహాజన సభకు సిఫారసు చేయుట

ii) చేర్చుకొనబడినవారికి వాటాలను కేటా యించుటకు, బదిలీచేయుటకు మహాజన సభకు సిఫారసు చేయుట.

iii) సెక్షన్-21 మేరకు అనర్హత పొందిన సభ్యులను తొలగించుటకుగాను మహాజన సభకు సిఫారసు చేయుట

iv) సెక్షన్-21ఎ, సెక్షన్-21-ఎ.ఎ మరియు 21-బి లలో చెప్పబడిన అనర్హత పొందిన కమిటీ సభ్యులను తొలిగించుటకు మరియు 21 బి. మేరకు తిరిగి నియమించుటకు మహజన సభకు సిపార్సు చేయుటకు మరియు వారిపై తయారుచేసిన నివేధికలను సభముందుంచుట.

v) ఋణాలు లేక డిపాజిట్ల రూపేణా నిధులను సేకరించుట మరియు వాటిని పెట్టుబడి పెట్టుట.

vi) సభ్యులనుండి ఋణముల కొరకు వచ్చిన ధరఖాస్తులను సంఘ నిర్వహణాధికారి సిఫార్సు మేరకు, వారి సభ్యత్వకాలమును బట్టి మంజూరు చేయుట మరియు ఇతర సేవలు, సౌకర్యములను కల్పించుట.

vii) సాంవత్సరిక బడ్జెట్‌కు లోబడి వ్యాపార అవసరములకు గాను వ్యయమును మంజూరు చేయుట.

viii) సంఘ కమిటీ పదవీకాలము ముగియకముందే కమిటీ ఎన్నికలను బైలాలలో చెప్పబడిన మేరకు నిర్వహించుట. అయితే ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 సెక్షన్-43 ప్రకారము ప్రభుత్వ సహాయముపొందే చేనేత సహకార సంఘాలకు రిజిస్ట్రారు

ఎన్నికలు నిర్వహించును.

ix) చట్టములో చెప్పబడిన మేరకు మహాజన సమావేశములను నిర్వహించుట.

x) సంఘ ఆడిట్‌ను సకాలంలో ముగింపజేసి ఆడిట్ రిపోర్ట్‌ను మహాజన సభ ముందుంచుట.

xi) సంఘ దినసరి పరిపాలనకు సంబందించిన వ్యవహారములపై నిర్ణయములు గైకొనుట.

xii) సిబ్బంది నియామవళిని, అర్హతలను, వేతన స్కేళ్ళు మరియు ఇతర అలవెన్సులను, పరిపాలన మరియు సాదరు ఖర్చుల నిధికి లోబడి నిర్ణయించి సంఘ మహాజన సభ మరియు రిజిస్ట్రారు ఆమోదమునకు పంపుట.

xiii) సెక్షన్ 51 క్రింది విచారణ నివేధికలను సెక్షన్ 52 లేక 53 క్రింది తనిఖీ నివేధికలను లేక సెక్షన్ 50 క్రింది ప్రత్యేక ఆడిట్ నివేదికను మహాజనసభ ముందుంచుట.

xiv) సెక్షన్ 50, 51, 52 లేక 53ల క్రింద అందజేయబడిన నివేదికల్లో చూపబడిన తప్పులను సరిదిద్దుట.

xv) సెక్షన్ 59 క్రింద సంఘఅధికారిని లేక సిబ్బందిని సస్పెండ్ చేయుట.

xvi) ఈ చట్టము మరియు అమలునందున్న ఇతర చట్టముల క్రింద ఏదేని నేర ప్రవృత్తికి చెందిన అభియోగము మోపబడిన ఎవరేని వ్యక్తి మీద దావా వేయుటకు చర్య చేపట్టుట.

xvii) అపరాదుల జాబితాను తయారుచేసి నిర్దేశించిన రీతిలో ప్రకటించి దానిని మహాజనసభ ముందుంచుట.

xviii) రావలసిన ఋణములను పరిశీలించి బకాయిల వసూలుకు తగిన న్యాయపరమైన చర్యలను గైకొనుట.

xix) సంఘమునకు సంబంధించిన సమాచారమును పర్యవేక్షక మండలికి, రిజిస్ట్రార్‌కు, ఆర్థికసహాయ బ్యాంకుకు మరియు సంఘము ఏ సమాఖ్య సంఘమునకు అనుబంధింపబడినదో దానికి పంపుట.

xx) పాలకవర్గసభ్యులకు, వారి బంధువులకు మంజూరు చేసిన ఋణములు మరియు వారు సంఘముతో చేసిన వ్యాపారము, వారిలో బకాయిపడిన వారితోకూడిన నివేదికలను మహాజన సభ ముందుంచుట.

xxi) సంఘ వార్షికనివేదిక సాంవత్సరిక ఆర్థిక పట్టికలు మరియు బడ్జెట్టును మహాజనసభ ముందుంచుట.

xxii) సభ్యులు, అధికారులు మరియు ఉద్యోగులకు సహకార విద్యను గరుపుటకు చర్యలు గైకొనుట.

xxiii) ఈ క్రింది అంశాలకు సంబంధించిన సమాచారం – నివేదికలు, పట్టికలను మహాజనసభ ముందుంచుట.

- ఎ) ఆస్తుల విక్రయం
- బి) నగదు వస్తు నిల్వలోటు
- సి) క్షేమనిధి, యితర నిధులతో పాటు నిఖరలాభాల పంపిణీ
- డి) పారు భాకీల రద్దు
- ఇ) సభ్యత్వం నుండి తొలగింపు
- ఎఫ్) సహకార విద్యానిధికి విరాళం, పరిపాలనా సాదరు ఖర్చుల నిధి ఏర్పాటు
- జి) సంఘ ఆశయాలకు విరుద్ధంగా పనిచేసిన సభ్యుల బహిష్కరణ
- హెచ్) ఆర్థిక సహాయం చేయు బ్యాంకుకు సంఘంను అనుబంధించుట
- ఐ) ఆర్థిక సహాయం చేయు బ్యాంకునకు మరియు ఇతర సంఘములకు ప్రతినిధులను ఎన్నిక చేయుట.
- జె) పర్యవేక్షక మండలి, అంతర్గత ఆడిటర్ల నియామకం వారి నివేదికల పరిశీలన మరియు తగిన చర్యలను చేపట్టుట.

xxiv) సంఘములు అభివృద్ధి చేయుటలోను, సంఘము రిజిస్ట్రేషను సందర్భములోను అయిన ప్రాథమిక ఖర్చులను చెల్లించుట మరియు బడ్జెట్‌కు లోబడి ప్రయాణ ఖర్చులు మరియు భత్యము చెల్లించుట.

xxv) సంఘ వ్యాపారమునకు అనువగు సబ్‌కమిటీలు మరియు ప్రత్యేక కమిటీలను నియమించుట,

xxvi) ఉప నిబంధనలో నిర్దేశించిన ప్రకారము, సంఘములో పనిచేయుచున్న ఉద్యోగులకు ప్రావిడెంటు ఫండు మరియు తదితర నిధులను ఏర్పరచుట మరియు వాటిని నిర్వహించుట,

xxvii) సంఘము తరపున కాంట్రాక్టులలో పాల్గొనుటకు, అందుకు ఉద్దేశింపబడిన వ్యాపార నిబంధనలు పైసలా చేయుట మరియు అన్ని దస్తావేజులు, ఒప్పందములు, పత్రములను వ్రాయుట మరియు సంఘ వ్యాపారమునకు సంబంధించిన రశీదులను జారీచేయుటకు ఒక ఆఫీసరుకు అధికారమిచ్చుట,

xxviii) సంఘముచే గాని, సంఘమునకు వ్యతిరేకముగాని ఏతేదీని న్యాయ సంబంధమైన ఉపక్రమణలరీత్యా కేసు పెట్టుట, నడిపించుట, ప్రతివాదము చేయుట, రాజీచేసుకొనుట లేదా పరిష్కారము చేసుకొనుట,

xxix) వాటాలు మరియు ప్రభుత్వము లేదా తదితర సెక్యూరిటీలను సంఘము తరపున ఎండార్సుమెంటు వ్రాయుటకు, అమ్ముట, బదిలీచేయుట లేదా తదితర విధముగా వ్యవహరించుట సెక్రటరీకిగాని లేదా ఒకరు లేక అంతకుమించిన కమిటీ సభ్యులకుగాని ఉద్యోగులకుగాని అధికారమిచ్చుట,

xxx) బ్యాంకు అకౌంటు లావాదేవీలు నడిపించుటకు సెక్రటరిగాని లేదా ఒకరు లేక అంతకు మించిన బోర్డు / కమిటీ సభ్యులకుగాని అధికారమిచ్చుట,

xxxi) సంఘము వ్యాపారము నడిపించుటకు రిజిస్ట్రారు అనుమతితో ఉప నిబంధనావళిని తయారుచేయుట,

xxxii) సంఘమునందుంచబడుటకు రోజువారి నగదు నిల్వ గరిష్ఠ పిరిమితిని నిర్ణయించుట మరియు సంఘము ఆస్తులను రక్షణ ఏర్పాటు చేయుటకు రిజిస్ట్రారువారి "అనుమతితో నిబంధనలు తయారు చేయుట".

xxxiii) సభ్యులు చెల్లించన వాటాధనము మీద 6 శాతముకు తక్కువగాని మొత్తమును వడ్డీగాగాని లేక డివిడెండుగాగాని చెల్లించుట. ఈ విషయములో జరుగు లోటుపాట్లకు పాలకవర్గము బాధ్యతవహించవలెను.

xxxiv) కొత్త కమిటీ ఎన్నికైనపుడు లేదా రిజిస్ట్రారుచే ఒకకమిటిగాని లేదా ఒక వ్యక్తిగాని నియమింపబడినప్పుడు, పాతకమిటీవారు సంఘరికార్డులు మరియు ఆస్తులు అప్పగించవలెను.

**31. అధ్యక్షుల మరియు ఉపాధ్యక్షుల అధికారములు:**

ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము మరియు రూల్స్ 1964కు లోబడి మరియు అప్పుడప్పుడు డైరెక్టర్ల బోర్డు / మేనేజింగు కమిటీవారు చేయు తీర్మానములకు లోబడి సంఘముయొక్క అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు ఈ క్రింద తెల్పబడిన అధికారములను కలిగియుండవలెను.

**ఎ) అధ్యక్షుల అధికారములు:**

i) అధ్యక్షుడు సంఘవ్యవహారములన్నింటిపై సాధారణ నియంత్రణ కలిగియుండవలెను.

ii) మహాజన సమావేశమునకు కమిటీ సమావేశమునకు మరియు పర్యవేక్షక మండలి (సూపర్‌వైజరీ కౌన్సిల్) సమావేశమునకు అధ్యక్షత వహించవలెను.

iii) వాటా ధృవపత్రముపై సంతకము చేయవలెను.

iv) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము సెక్షన్ 116 (సి)కి లోబడి రిజిస్ట్రారు అనుమతించిన ఉద్యోగుల సర్వీసునిబంధనలకు లోబడి సంఘ సిబ్బందిని నియమించవచ్చును.

v) కార్యదర్శి ఎవరూలేనప్పుడు అధ్యక్షుడు సంఘముయొక్క అకౌంటు పుస్తకములన్నింటికి సంరక్షకుడిగా యుండవలెను.

vi) అధ్యక్షుడు మరియు కార్యదర్శి ఉమ్మడిగా మరియు విడివిడిగా, మరియు కార్యదర్శి లేనిచో అధ్యక్షుడు సంఘములో ఉంచవల్సిన పుస్తకములను ఉంచి, వ్రాయించి లేక వ్రాసి మరియు వాటిని ధృవీకరించవలెను. మరియు వాటిని ఆడిటు, విచారణ, తనిఖీ లేదా ఎన్నికల అధికారి కోరినప్పుడు అందించవలెను లేదా అందించుటకు భాద్యత వహించవలెను.

**బి) ఉపాధ్యక్షుడి అధికారములు:**

అధ్యక్షుడు లేనిచో సమావేశములకు ఉపాధ్యక్షుడు, అధ్యక్షత వహించవలెను. అధ్యక్షుడు రాజీనామా చేసినా, అట్టి రాజీనామా రిజిస్ట్రారు ఆమోదించిన నాటినుండి మరియు అధ్యక్షుడు వరుసగా మూడు నెలలకు పైబడి గైరుహాజరైనను లేక మరణించినను బైలాలో చెప్పబడిన ప్రకారము ఎన్నికలు సదరు పదవికి జరుగనంతవరకు ఉపాధ్యక్షుడు, అధ్యక్షుని అధికారములు చెలాయించవలెను.

**32. కార్యదర్శి మరియు కోశాధికారి అధికారములు – విధులు :**

నూలుకొనుబడి లేదా బట్టలు అమ్మకం, ఒక సహకార సంవత్సరములో రూ. 15,00,000/– కు మించి యున్నచో రిజిస్ట్రారు పూర్వ అనుమతితో మేనేజింగు కమిటీ / డైరెక్టర్ల బోర్డు అర్హతలు కలిగిన వ్యక్తులలో నౌకరిని, వేతనముపై పూర్తికాలము పనిచేసెడు కార్యదర్శిని నియమించవలెను. వేతనముపై నియమింపబడ్డ కార్యదర్శికి బోర్డులో స్థానము వుండరాదు వేతనముపై నియమింపబడిన కార్యదర్శి లేదా గౌరవ కార్యదర్శి (ఏ విధముగా నుండిన ఆ విధముగ) యీ క్రింది అధికారములను కలిగి యుండును.

**కార్యదర్శి అధికారములు – విధులు:**

ఎ) ఆయన, మేనేజింగు కమిటీవారిచే అప్పుడప్పుడు తనకు ధారాదత్తముచేయు అధికారములను చెలాయించవలెను.

బి) మేనేజింగు కమిటీవారిచే నియమింపబడిన పరిమితులకు లోబడి, ఆయన సంఘపు

బ్యాంకు అకౌంటు లావాదేవీలు నడిపించుటకు అధికారము కలిగియుండవలెను.

సి) ఆయన ఈ క్రింది వాటికి జవాబుదారై యుండవలెను.

i) సంఘము తరుపున ఉత్తరప్రత్యుత్తరములను జరుపుట మరియు సంఘముయొక్క లెక్కల (అకౌంట్‌ల) పుస్తకములను, రిజిష్టర్లను నిర్వహించుట:

ii) ఉపనిబంధనల ననుసరించి, సంఘంయొక్క కార్యకలాపములను నిర్వహించుట.

iii) డిపాజిట్లను స్వీకరించి, ఇందు నిమిత్తము తయారుచేయబడిన నియమావళి ప్రకారము డిపాజిట్ల సర్టిఫికెట్లను జారీచేయుట మరియు అట్టి డిపాజిట్లు కాలపరిపక్వము పొందిన పిమ్మట వడ్డీతో సహా ఇచ్చివేయుటకు ఏర్పాట్లు చేయుట:

iv) బడ్జెట్ కేటాయింపునుండి మేనేజింగు కమిటీచే నిర్ణయింపబడిన ప్రతివొక పద్దు పరిమితుల మొత్తమునకు లోబడి కంటింజెన్సీలపై ఖర్చు చేయుటకు:

v) సంఘ సభ్యత్వమునకు వచ్చు ధరఖాస్తులను స్వీకరించుట అట్టి ధరఖాస్తుదారులకు సంబంధించిన రికార్డులను నిర్వహించుట, అట్టి ధరఖాస్తులన్నియు మేనేజింగు కమిటీ మరియు మహాజన సభముందుంజుట 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7వ చట్టములోని 19 (3) విభాగము క్రింద నియమింపబడిన కాలపరిమితిలోగా మహాజన సభ నిర్ణయమును ధరఖాస్తుదారునకు తెలియజేయుట:

vi) సంఘమునకు చెల్లింపబడు యావత్తు పైకములకు రశీదులిచ్చుట అయితే సంఘము తీసుకొను అన్ని ఋణములకు వ్రాసియిచ్చెడు రశీదులు లేక పత్రములను కార్యదర్శి మరియు మేనేజింగు కమిటీ సభ్యులలో ఇద్దరు సంతకము చేయవలెను. అట్టి మేనేజింగు కమిటీ సభ్యులలో అధ్యక్షుడు గాని, ఉపాధ్యక్షుడుగాని ఒకరుగా వుండవలెను.

vii) సంఘము లావాదేవీలకు లేదా సంఘము కార్యకలాపములు నెరవేర్చుటకు అవసరమైన ఓచర్లు, రశీదులు, ఆస్తి అప్పులను చూపు బ్యాలెన్సు షీటు మరియు రిజిస్ట్రారు వారిచే ఇతర డాక్యుమెంట్లు మరియు స్టేట్‌మెంట్లు తయారు చేయుట

viii) సంఘ మహాజనసభ జరుపుటకు ముందు ఎన్నికలు జరుపుటకు ముందుగా బైలాలో నిర్దేశింపబడిన రీతిలో ఓటు హక్కు కలిగిన కలిగిలేని సభ్యుల జాబితాను తయారుచేసి పాలకవర్గము అనుమతితో సంఘంముఖ్య కార్యాలయము దాని బ్రాంచీల నోటీసుబోర్డులందు ఉంచవలెను.

ix) పర్యవేక్షక మండలికి కార్యదర్శి కన్వీనర్‌గా వ్యవహరించవలెను.

మరియు రిజిస్ట్రారు వారిచే కోరబడు యితర డాక్యుమెంట్లు మరియు స్టేట్‌మెంట్లు తయారుచేయుట.

**బి) కోశాధికారి అధికారములు విధులు:**

కోశాధికారి, మేనేజ్‌కమిటీ వారిచే అప్పుడప్పుడు తనకు దారాదత్తము చేయు అధికారములను, విధులను నెరవేర్చవలెను.

**33. కార్యనిర్వహణ కొరకు ఉప నిబంధనలు తయారుచేయుట :**

సంఘ కార్యనిర్వహణ కొరకు చట్టం అందలి రూల్స్, సంఘ నిబంధనలననుసరించి ఉపనిబంధనలను తయారుచేయుటకు సంఘము యొక్క మేనేజింగ్ కమిటి అర్హత కలిగియుండవలెను. అట్టి ఉపనిబంధనలు సంఘము మినిటు పుస్తకములో వ్రాయబడవలెను. వాటిని ఆమోదము నిమిత్తము రిజిస్ట్రారుకు నివేదించవలెను. వాటిని సహకార సంఘముల రిజిస్ట్రారు వారు అంగీకరించిన పిమ్మట అమలులోనికి వచ్చును.

**34. ఉప కమిటీ నియామకమునకు అధికారము :**

మేనేజింగు కమిటీ వరు తాము అవసరమని తలంచిన ఉపకమిటీలను నియమింపబచ్చును మరియు ఉపనిబంధనల ననుసరించి తనకు గల అధికారములను అట్టి కమిటీలకు దారాదత్తము చేయవచ్చును మరియు అట్టి దారాదత్తము చేయబడిన అధికారములన్నింటికిగాని లేక ఏదేనికిగాని తమ విచక్షణానుసారము ఉపసంహరించుకోవచ్చును ఆ విధముగా నియమింపబడిన కమిటీ లేక కమిటీలు మేనేజింగ్ కమిటీ యిష్టముపై పనిచేయవలెను. అట్టి కమిటీని మొత్తముగా రద్దు చేయుటకు లేదా అందలి ఎవరేని సభ్యుని తొలగించుటకు మేనేజింగ్ కమిటీకి అధికారము కలదు.

**35. ఉచితముగా పనిచేయుట :**

మేనేజింగు కమిటీ సభ్యులు ఉచితముగా పనిచేయవలెను. కాని డైరెక్టర్ల మేనేజింగ్ కమిటీవారిచే అప్పుడప్పుడు నిర్ణయింపబడి, రిజిస్ట్రారు ఆమోదము పొందినట్టి రేట్ల చొప్పున, డైరెక్టర్లకు ప్రయాణపు ఖర్చులు మరియు కరువు బత్తెములను చెల్లింపవలెను.

అయితే, సంఘము జరిపిన లేక జరగబోవు బోర్డు మీటింగులకు హాజరై అదే మీటింగ్ తేదీని యితర సహకార సంస్థ లేక సంస్థలు జరిపిన మీటింగులకు హాజరైన ప్రయాణములకు, అట్టి సంస్థ లేక సంస్థలనుండి ప్రయాణపు ఖర్చులు మరియు యితరుల అలవెన్సులను క్లెయిము చేయుటకు వారికి హక్కు కలదు.

అట్టి ప్రయాణములకైన ప్రయాణపు ఖర్చులు మరియు యితర అలవెన్సులు కోరిన వ్యక్తి ఆ విధముగా ప్రయాణపు ఖర్చులు మరియు ఇతర అలవెన్సులను అట్టి ఇతర సంస్థనుండి కోరుటగాని, తీసుకొనుటగాని చేయలేదని విధిగా ఒక ధృవపత్రమును సమర్పించవలెను.

సర్వసభ్య సమావేశములో ముందుగా పొందబడిన అనుమతితోనూ, మరియు రిజిస్ట్రారు వారి ఆమోదముతోను మరియు బడ్జెటు కేటాయింపు నిర్దేశింపబడిన పరిమితి ఒత్తమునకు లోబడి మేనేజింగు కమిటీ సభ్యులు వారు హాజరైన ప్రతి ఒక్క మీటింగుకు రూ....................లకు మించని రేటు ప్రకారం సమావేశ రుసుము తీసుకొనవచ్చును.

**గమనిక :** సంఘము ఆర్థిక పరిస్థితిననుసరించి అట్టి వాస్తవిక రేటు సర్వసభ్య సభ వారిచే అప్పుడప్పుదదు నిర్ణయింపబడవలెను.

**36. ఉద్యోగుల సర్వీసు నిబంధనలు :**

సర్వీసులో చేర్చుకొనుటకు మరియు షరతుల పద్ధతిని రూపొందించుట మరియు సంఘములో పనిచేయుచున్న వేతనోద్యోగులు లేక సిబ్బంది వేతనము మరియు భత్యములు సవరించుటకు లేదా క్రమబద్దము చేయుటకు అర్హతగల అధికారిని నిర్ణయించుట, మరియు వారిపై క్రమశిక్షణ చర్యలను విధించు పద్ధతిననుసరించుట మొదలగువన్నియు అందులకుగాను రూపొందింపబడిన ప్రత్యేక నిబంధనలచే పరిపాలితమై యుండవలెను.

**37** (i) వేరు వేరు తరగతులకు సంబంధించిన సంఘములలో అట్టి ప్రత్యేక తరగతికి చెందిన సంఘమునకుగాను రిజిస్ట్రారు వారిచే అప్పుడప్పుడు నిర్ణయింపబడునట్టి అర్హతలు కలిగి మరియు అట్టి సంఘమునకు రిజిస్ట్రారు వారిచే అప్పుడప్పుడు నిర్ణయించెడు హామీ కట్టిననే తప్ప ఏ వ్యక్తియు వేతనోద్యోగిగా గాని, లేదా ఉద్యోగములో ఏ విభాగమునందుకు ఉద్యోగిగా గాని సంఘములో నియమింపబడరాదు.

(ii) ఒకటవ విభాగము సూచింపబడిన విధముగా అర్హతలు పొందియుండినట్టి లేదా రిజిస్ట్రారువారిచే ఆదేశింపబడిన కాలపరిమితిలో హామీ కట్టనట్టి ఏ వ్యక్తియు సంఘములో వేతనోద్యోగిగాగాని లేదా ఉద్యోగిగాగాని నిలిపి ఉంచుకొనబడరాదు.

**38.** ప్రతి సంవత్సరమునకు సర్వసభ్య మండలిచే మంజూరు చేయబడిన ప్రకారము బడ్జెటు కేటాయింపుననుసరించి సంఘము మేనేజిమెంటుకు అవసరమని భావించునట్టి ఖర్చులు చేయుటకు మేనేజింగు కమిటీ వారికి అధికారము కలదు.

**39. మహాజన సభ అధికారాలు :**

సంఘంపై తుది అధికారం సర్వసభ్య మండలి పరమైయుండును. అయితే ఈ అధికారం కమిటీ లేక సంఘ ఏ అధికారికి చట్టం, రూల్స్, బైలాల ద్వారా లభించిన అధికారాలను వారు వినియోగించుటకు భంగం కలిగించరాదు.

ఈ చట్టంలోని ఇతర నిబంధనలకు లోబడి సర్వసభ్య మండలి ఈ క్రింది విషయాలు నిర్వహించవలెను.

i. సభ్యులు, కమిటీ సభ్యుల ఎన్నిక, తొలగింపు;
ii. రిజిస్ట్రారుకు వార్షిక నివేదికలు సమర్పించుట;
iii. ఆడిట్ రిపోర్టు, వార్షిక రిపోర్టు పరిశీలన;
iv. నికర లాభాలను పరిష్కరించుట;
v. నిబంధనావళి సవరణ;
vi. సభ్యుని బహిష్కరణ;
vii. ఆదాయ వ్యయాలు, వార్షిక బడ్జెటును ఆమోదించుట;
viii. ఆర్థిక సహాయం చేయు బ్యాంకుకు లేదా ఇతర సంఘాలకు సంఘమును అనుబంధీకరించుట;
ix. ఆర్థిక సహాయం చేయు బ్యాంకు గాని, లేక ఇతర సంఘాలకు గాని ప్రతినిధులను ఎన్నుకొనుట అయితే ఈ నిబంధన క్రింద ప్రతినిధి ఎన్నుకొనబడేవరకు అధ్యక్షుడే అట్టి అనుబంధ సంఘాలకు ప్రతినిధిగా వ్యవహరిస్తారు;
x. కమిటీ సభ్యులకు లేదా నిర్ణయింపబడునట్టి వారి సమీప బంధువులకు మంజూరు చేయబడిన ఋణములను, అడ్వాన్సులను లేదా వారు సంఘముతో చేసిన వ్యాపారమును సమీక్షించుట, సంఘమునకు రావలసిన పైకాలను రాబట్టుటలో జరిగిన ఏదేని లోపమును గురించి రిజిస్ట్రారుకు నివేదించుట;
xi. కమిటీ సభ్యులు కాని సభ్యుల నుండి ఇద్దరిని అంతర్గత ఆడిటర్లుగా నియమించుట;
xii. తన చేత నియమింపబడిన అంతర్గత ఆడిటర్ల యొక్క నివేదికను పరిశీలించుట;
xiii. సహకార విద్యానిధిని ఏర్పాటు చేయుట;

xiv. సెక్షను 51 క్రింద విచారణ నివేదికను, 52,53 ల క్రింద తనిఖీ నివేదికలను, సెక్షను 50 క్రింద జారీ చేయబడిన ప్రత్యేక ఆడిటు నివేదికలను పరిశీలించుట;

xv. పారుబాకీలు గుర్తించి నిర్ణయం తీసుకొనుట;

xvi. సరుకు, నగదు నిల్వలలో లోటును భర్తీ చేయుటకు ఏర్పాటు చేయుట;

xvii. పర్యవేక్షక మండలిని ఏర్పాటు చేసి, అది చేయవలసిన విధులను నిర్ధారించుట మరియు దాని నివేదికను పరిశీలించుట;

xviii. ఆస్తి, బాధ్యతల బదిలీ, సంఘ విభజన లేక ఏకీకరణకు సంబంధించిన నిర్ణయం చేయుట;

xix. కమిటీ సభ్యుల సమావేశపు హాజరును సమీక్షించుట;

xx. సభ్యత్వమును సమీక్షించుట;

xxi. కమిటీ సభ్యుల మరియు సభ్యుల యొక్క అనర్హతలకు సంబంధించిన నివేదికను సమీక్షించుట;

xxii. బకాయిలను మరియు బకాయి దారులను సమీక్షించుట;

xxiii. సిబ్బంది నియమావళిని, వారికి చెల్లించవలసిన జీత భత్యములను మరియు సాదరు ఖర్చులను, పరిపాలన మరియు సాదరు ఖర్చుల నిధికి లోబడి ఆమోదించి, రిజిస్ట్రారు వారి ఆమోదమునకు పంపుట;

రూలు (26-ఎ) ప్రకారం పైన చెప్పబడిన అంశములు మాత్రమే గాక క్రింద చెప్పబడు అంశాలు కూడా మహాజన సభ చర్చనీయాంశాలుగా ఉండాలి;

ఎ. పర్యవేక్షక మండలి సూచనలు.

బి. సభ్యులు, పాలకవర్గ సభ్యులు, పాలకవర్గం మొత్తం అనర్హతకు సంబంధించిన అంశములు.

సి. అపరాధుల(డిఫాల్టర్స్)కు సంబంధించిన అంశములు.

డి. సంఘములో ఉంచుకున్న సహకార విద్యా నిధి వినియోగం గూర్చి.

**40. మహాజన సభ సమావేశములు :**

ఎ. సంఘ కార్యనిర్వహణ నిమిత్తంము ఏ సమయమునందైనను మేనేజింగు కమిటీ వారు సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయవలెను. అయితే అట్టి సమావేశము కనీసము సహకార సంవత్సరమునకు రెండుసార్లు, ప్రతి ఆరు మాసములకు ఒకసారి అనగా 30 సెప్టెంబరు వరకు ఒకసారి మరియు 31 మార్చి వరకు మరియొకసారి ఏర్పాటు చేయవలెను.

బి. సర్వసభ్య మండలి సమావేశము సంఘమందలి అందరు సభ్యులతో కూడుకొని యుండవలెను.

**40-ఎ. అదియాచన మహాజన సభ :**

సంఘము మొత్తము సభ్యులలో 2/3 వంతు సభ్యులుగాని లేదా సంఘము బాకీపడి యుండెడి ఆర్థిక సహాయము చేయు బ్యాంకుగాని, సంఘము అనుబంధింపబడి యుండెడి సమాఖ్య సంఘముగాని, లేక రిజిస్ట్రారువారుగాని లేక ఆయనచే అధికారము పొందిన ఎవరేని వ్యక్తిగాని కోరినపుడు సదరు లిఖిత పూర్వకమైన అధియాచన అందిన ముప్పది దినములలోపల మేనేజింగు కమిటీ వారు సర్వసభ్య సమావేశము ఏర్పాటు చేయవలెను.

**41. ఓటు హక్కు :**

ఏ సభ్యుడైనను ఒక సహకార సంవత్సరములో బైలా నెం. 12 లో నిర్దేశించిన వ్యాపారము చేయనియెడల, సేవలను, సౌకర్యాలను నిర్ణయించిన కనీస స్థాయిలో వినియోగించుకొనని యెడల అట్టి సభ్యులు సంఘ ఎన్నికల యందు పోటీ చేయుటకు లేక ఓటు చేయుటకు అర్హులు కారు. అయితే ఈ క్రింది అర్హతలు కలిగిన వారు మాత్రమే ఓటుహక్కు కలిగియుందురు.

ఎ. కనీసం రూ. 50/- వాటాధనాన్ని తన పేరు మీద కలిగియుండాలి.

బి. సంఘంలో ఒక సంవత్సర కాలంలో కనీసం రూ. 50/- లు నిర్బంధ పొదుపు చేసియుండాలి.

సి. వరుసగా 12 నెలలపాటు సభ్యత్వం కలిగియుండాలి.

డి. నగదురూపేణ లేక వస్తురూపేణ సంఘమునకు చెల్లించవలసిన దానిని గడువు తేది నుండి మూడు మాసముల లోపు చెల్లించి బకాయిదారు కాకుండా ఉండాలి. ఇట్టి వారితో కూడిన జాబితాను తయారు చేసి సంఘ మహాజన సభ జరుగుటకు ముందు మరియు ఎన్నికలకు ముందు సంఘ కార్యాలయ నోటీసుబోర్డునందు ప్రకటించవలెను.

**42. మహాజన సభకు కోరం :**

సర్వసభ్య సమావేశమునకు హాజరగుట సంఘములోని ప్రతి మెంబరు యొక్క విధియైయున్నది. తత్కాలమందు సంఘపు జాబితాలోని మొత్తము సభ్యుల సంఖ్యలో పదింట ఒక వంతు (1/10 లేదా 10 శాతము) తగ్గక హాజరై యుండిన యెడలనే సర్వసభ్య సమావేశమును జరుపవలెను. ఇతర సమావేశములకు చట్టములో పేర్కొన్న విధంగా కోరం ఉండవలెను.

**43.** సంఘ అధ్యక్షుడు లేదా ఆయన హాజరు కాని యెడల ఉపాధ్యక్షుడు సర్వసభ్య సమావేశములను ప్రారంభించవలెను వారిరువురు హాజరు కానియెడల ఆ సభాదిపత్యము వహించుటకు తమలోనుంచి ఒకరిని సభాపతిగా సర్వసభ్య మండలివారు ఏర్పాటు చేసుకొనవలెను. హాజరైన ప్రతి సభ్యునకు ఒక సీటు మాత్రమే ఉండును. 16 వ ఉపనిబంధనలో తెలిపిననేతప్ప మిగిలిన ఆ విషయములను హాజరు అయివుండి ఓట్లు వేసిన సభ్యులయొక్క అధిక ఓట్లనుబట్టియే పరిష్కరించబడవలెను. ఇరుప్రక్కన ఓట్ల సంఖ్య సమముగా ఉండునపుడు ఆ సభాధ్యక్షునకు రెండవ ఓటు లేక కాస్టింగ్ ఓటు ఉండును. అయితే మేనేజింగు కమిటీ సభ్యుల ఎన్నిక నిమిత్తము ఏర్పాటు కాబడిన సర్వసభ్య సమావేశములో 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘము ఆ నియమావళిని 22 వ నియమావళి ప్రకారం ఎన్నికల అధికారి సభాధ్యక్షత వహించి కార్యక్రమమును నడిపించవలెను. ఇరుప్రక్కల ఓట్ల సంఖ్య సమముగా నుండునప్పుడు రిటర్నింగు అధికారి లేక ఎన్నికల అధికారి కాని ఛైర్మన్‌కు కాస్టింగ్ ఓటు లేక రెండవ ఓటు ఉండును.

**44.** సర్వసభ్య సభను సమావేశపరచుటకు ముందు సభ్యులకు 15 రోజులు నోటీసును సామాన్యముగా ఇవవ్వలెను. సర్వసభ్య మండలి సమావేశ నోటీసు సభ్యులకు ఈ క్రింద సూచించబడిన పద్ధతులలోనేదేని ఒక పద్ధతిలో ఇవ్వవలెను.

i) సంఘ వ్యవహారములు జరుపబడు ప్రాంతములో స్థానిక బట్వాడా ద్వారాను.

ii) నోటీసు "సర్టిఫికేట్ ఆఫ్ పోస్టింగ్"

iii) రిజిష్ట్రరు పోస్టు ద్వారా క్రింద పోస్టు ద్వారా పంపుట

ఉపనిబంధనల సవరణ విషయములో అట్టి నోటీసు ఈ నిబంధనలోని (ii) వ పద్దులో సూచించిన పద్ధతిలో మాత్రమే పంపబడవలెను. మరియు అట్టి నోటీసులో, సవరణ చేయుటకు ఉద్దేశింపబడిన నిబంధన స్వరూపమును స్పష్టముగా తెలుపవలెను.

డైరెక్టర్ల బోర్డు/మేనేజింగు కమిటీ తీర్మానము ద్వారా సభ్యమండలి సమావేశములు ఏర్పాటు కాబడవలెను.

**45. సమావేశ చర్యలు రికార్డు చేయుట :**

సర్వసభ్య మండలి, మేనేజింగు కమిటీ లేదా ఏదేని ఉప కమటీ సమావేశపు చర్యలు సంఘము మినిటు పుస్తకములో రికార్డు చేయబడవలెను. మరియు కార్యక్రమానంతరం అట్టి చర్యల క్రింద సభాధ్యక్షునిచే అందులో సంతకము చేయబడవలెను.

**46. సంఘ బైలాల సవరణ :**

సహకార సంఘాల శ్రేయస్సు దృష్ట్యా సహకార సూత్రాలకు సహకార సంఘాల చట్టం, నియమావళికి వ్యతిరేకంగాకాక నగదు నిబంధనావళికి మార్పులను, చేర్పులను చేయవలసి వచ్చినప్పుడు అట్టి మార్పు ఆవశ్యకతను వివరిస్తూ ప్రస్తుతమున్నరీతిని, మార్పుచేయవలసిన రీతిని తెలియజేస్తూ సంఘ సర్వసభ్య సమావేశము నందుంచి హాజరై ఓటు చేసిన సభ్యులలో 2/3 వంతు మెజారిటీ సభ్యుల ఆమోదము పొందవలెను. అట్టి మార్పును చేయుటకు అంగీకారము తెల్పు సర్వసభ్య సమావేశములో గైకొనబడిన తీర్మానము తేదీ నుండి 30 రోజలలోపల సదరు తీర్మానపు నకలును రిజిస్ట్రారుకు రిజిస్ట్రేషను నిమిత్తం పంపవలెను.

**47. వ్యాపారము :**

ఎ) సభ్యులకు కావలసిన సామాగ్రులను నగదుగాని, అరువుకుగాని, కొనుటకొరకును తమకు సబబని తోచిన ఈ షరతుల మీద నగదుకుగాని, అరువుకుగాని వాటిని అవసరమైనచో సభ్యులకు విక్రయించుట కొరకు ఏర్పాటు చేయుట మేనేజింగ్ కమిటీ విధియైయున్నది. పరిశ్రమకు అవసరమైన నూలు మరియు యితర ముడిపదార్థములను, నగదుకుగాని, అరువునకుగాని కొనుటకొరకును వాటిని చేనేత పారిశ్రామిక సభ్యులకు అడ్వాన్సుగాయిచ్చి అందుకు ప్రతి ఒక్కరి విషయములో నిర్దేశింపబడిన ప్రత్యే వివరణములననుసరించి వాటిని బట్టల రూపకముగా మార్పుచేసి సంఘమునకు వప్పజెప్పుటకును, ఏర్పాటుచేయుట కూడా మేనేజింగు కమిటీ విధియైయున్నది. వస్తువులు తయారుచేయుటకు మేనేజింగ్ కమిటీ బోర్డు వారిచే అందులకుగాను తమవల్ల చేయబడిన ఉపనిబంధనలు ఏవైనా ఉంటే వాటిననుసరించి నిర్ణయింపబడిన రేట్ల ప్రకారం వేతనములు చేనేత పారిశ్రామిక సభ్యులకు ఇవ్వబడవలెను. సభ్యులకు నూలును అరువునకు గాని లేదా నగదుకుగాని అమ్ముటకు మేనేజింగు కమిటీకి అధికారములేదు.

**48.** సంఘములోగల చేనేత పారిశ్రామిక సభ్యులకు నూలును మరియు యితర వస్తువులను అడ్వాన్సుగా యిచ్చుట క్రమబద్ధము చేయుటకు, పనిముట్లను వారికి అమ్ముటకు మరియు వాటి విలువను ఆయా సభ్యులనుండి రాబట్టుటకు, బోర్డు మేనేజింగ్ కమిటీవారు ఉపనిబంధనలను ఏర్పరచుకొనవలెను. మరియు వారు ముఖ్యముగా ఒక సభ్యునిపై ఏ కాలమందైనను నిలువయుండు తగు ముడివస్తువుల విలువ పరిమితిని నిర్ణయించవలెను. అట్టి ఉపనిబంధనలు, సంఘము మినిటు పుస్తకములో వ్రాసి, వాటిని సహకార సంఘముల రిజిస్ట్రారు ఆమోదమునకు పంపవలెను. ఈ ఉపనిబంధనలు అప్పుడప్పుడు మార్పు చేయుటకు, మరియు వాటిని రిజిస్ట్రారు ఆమోదము పొందిన పిమ్మట అమలులో పెట్టుటకు, మేనేజింగు కమిటీకి అధికారము కలదు.

ప్రతి సభ్యునకు యివ్వబడిన నూలు అడ్వాన్సులు అతని వాటాధనమునకు 10 రెట్లుగాని లేదా రూ. 50/- లకు గాని ఎక్కువ మొత్తం అట్టిదానికి మించియుండరాదు. అట్టి అడ్వాన్సులు యిచ్చునప్పుడు ప్రతి ఒక్క సభ్యునకు అవసరమైన అన్ని పరిస్థితులలో ఒకరినిగాని లేదా యిరువురినిగాని జామీనుదారులుగా పాలకవర్గము వారు విధిగా తీసుకొనెడు షరతుపై అట్టి అడ్వాన్సులు ఇవ్వబడవలెను.

**49**. వస్తువులను సంఘమునకు అత్యధిక లాభదాయకముగా నుండునట్లు అమ్మకపు ఏర్పాట్లు చేయవలెను. అమ్మకపు లావాదేవీలు యావత్తు సాధారణముగా నగదుకుగాని లేదా బ్యాంకుల ద్వారా సొమ్ము ఇవ్వబడు పద్ధతిలోగాని చేయవలెను. అయితే మేనేజింగు కమిటీ వారిచే చేయబడి రిజిస్ట్రారుచే ఆమోదింపబడినటువంటి నిబంధనల ప్రకారం తయారు వస్తువులను సహకార విక్రయశాలలు (స్టోర్సు) సకలార్ధ సాధక సహకార సంఘములు మొదలైన సహకార సంస్థలకు అరువుకు గాని, కన్‌సైన్‌మెంటు పద్ధతిని గాని పాలకవర్గమువారు విడుదల చేయవచ్చును.

**50.** ముడి వస్తువులను తాను అడ్వాన్సు పుచ్చుకొని, అట్టి వస్తువులను యితరత్రా విక్రయించినను లేదా మేనేజింగు కమిటీవారు నిర్ణయించు షరతులకు విరుద్ధముగా వాటిని మరియొక విధముగా వినియోగించినను, అది ఒక నేరముగా పరిగణింపబడి అట్టి ప్రతి నేరమునకు రూ. 5/- లకు మించని జరిమానాకు పాత్రుడగును. మరియు అట్టి ప్రవర్తన కొనసాగుచుండినయెడల సర్వసభ్య మండలిచే సభ్యుని సంఘమునుండి తొలగింపబడుటకుకాని, లేదా అతడు తన హక్కులను చలాయించుటకు అనుమతింపబడుటవరకుగాని డైరెక్టర్లబోర్డు/మేనేజింగ్ కమిటీ వారు సభ్యుల హక్కులను, అతను చలాయించకుండా నిలిపివేయుటకు ఉత్తరువు ఈయవచ్చును.

**51.**

i) ప్రతి దినము తాను తయారుచేసిన వస్తువులను సంఘమునకు వప్పగించుట, సభ్యుల విధియైయున్నది. లెక్కలు ప్రతి నెలాఖరున తేల్చుకొనవలెను. తాను తయారుచేసిన వస్తువులను సంఘమునకుగాని మరియెక విధముగా విక్రయించు సభ్యుడు ప్రతి నేరమునకు రూ. 5/- లకు మించని జరిమానాకు పాత్రుడగును. విధిని ఇంకనూ ఉల్లంఘించుచుండిన ఎడల ఆ విషయము సర్వసభ్య మండలిచే పరిష్కరించబడువరకు అతని సభ్యుని హక్కులేకుండా నిలుపుటకు డైరెక్టర్ల బోర్డు/మేనేజింగు కమిటీ వారికి అధికారము కలదు.

ii) ఏ సభ్యుడుగాని సంఘమునకు కాదని యితరత్రా పనిచేయరాదు అలా చేసిన సభ్యుడు సంఘమునుండి తనకు రావలసిన బోనసును, సభ్యత్వపు హక్కులను డైరెక్టర్ల బోర్డు/ మేనేజింగ్ కమిటీ వారిచే నిర్ణయింపబడిన ప్రకారం కోల్పోవును.

**52.** ప్రతి సభ్యుడును తన పరిశ్రమకు కావలసిన ముడిసరుకును, యావత్తును, దానిలో యైదనను, సంఘము కోరినప్పుడు సంఘమునుండియే కొనవలెను. సంఘమునుండి గాక మరియొక విధముగా ముడిసరుకులను కొను సభ్యుడు అట్లు చేసి ప్రతి నేరమునకు రూ. 5/- లకు మించని జరిమానాకు పాత్రుడగును. ఈ విధిని యింకను ఉల్లంఘించుచుండిన యెడల ఆ విషయము సర్వసభ్య మండలిచే పరిష్కరింపబడువరకు అతనికి సభ్యుని హక్కులు లేకుండా నిలుపుదల చేయుటకు మేనేజింగు కమిటీ వారికి అధికారము కలదు.

**53.** i) మేనేజింగు కమిటీ వారిచే నిర్ణయించబడిన ప్రకారం బయానా డిపాజిటు నగదు రూపములో సదరు సభ్యులనుండి తీసుకొనిగాని సహకార సభ్యులకు నూలు సరఫరా చేయరాదు.

ii) మేనేజింగు కమిటీ వారిచే నియమింపబడిన ఒకరు లేక యిద్దరు డైరెక్టర్లచే ప్రతి అర్ధ సంవత్సరముననూ సంఘము యొక్క నిల్వతో తనిఖీ చేయబడవలెను. మరియు తరుగుదలను వాటికి సంబంధించిన వ్యక్తి లేక వ్యక్తులనుండి రాబట్టుటకు తగిన చర్య తీసుకొనవలెను.

**54. నగదు అడ్వాన్సులు :**

సభ్యులకు చేనేత పనులకుగాను నగదు అడ్వానులు చేయుటకు మేనేజింగు కమిటీ వారికి అధికారము కలదు. అయితే అట్టి అడ్వాన్సులు మగ్గమునకు ఒక్కంటికి రూ. 10/- లు మించరాదు. తయారైన వస్తువులను అప్పగించునప్పుడు లేక వేతనములను ఇచ్చునపుడు ఈ నగదు అడ్వాన్సులను సర్దుబాటుకు గాను ఏరాపటు చేయవలెను.

**54-ఎ.** సంఘము యొక్క సభ్యుడు గాని లేక కార్యవర్గ సభ్యుడుగాని ఉద్యోగి గాని సంఘ కార్యకలాపములకు సంబంధించిన ఏ కార్యనిమిత్తమైనను/అనామతు అడ్వాన్సుగా తీసుకొన్న మొత్తము ఏదైనను ఒక నెలలోపల సదరు కార్యమునకై వినియోగించి జమ ఖర్చులు సంఘములో చేయించవలెను.

**55.** నగదు అడ్వాన్సు కోరు సభ్యుడు మేనేజింగు కమిటీ వారికి తృప్తికరమగునట్టి ఒకరు లేక యిద్దరు జామీను సమర్ధించవచ్చును. ఏ సభ్యుడుగాని తనిఖీ చేయబడిన నూలును బట్ట రూపకముగా ఒక పక్షములోగా సంఘమునకు అప్పగించకుండా ఉంచుకొనరాదు. అట్లు చేయక వాయిదా దాటించినచో, వాయిదా నాటినుండియు ప్రతిపక్షమునకుగాని, అందలి భాగమునకుగాని నూలు ధరలో 1కి.........................పైసలు చొప్పున దండన చెల్లించవలెను. అట్టి నేరము ఒక నెలకు మించినచో ఆ సభ్యునివలన రావలసిన బాకీలు వెంటనే వసూలు చేసి యికముందు ఆ సభ్యునకు నూలు సరఫరా నిలిపివేయవలెను.

**56. సమిష్టి క్రయ, విక్రయములు :**

1. సభ్యులకు కావలసిన గృహకృత్యపు లేక యితర సామాగ్రిని మేనేజింగు కమిటీవరు టోకుగా కొనవచ్చును. కాని అట్లు కొనుటలో వారు సభ్యుల తరపున ఏజంటుగా మాత్రమే వ్యవహరించవలెను. గాని అందువలన వచ్చే ఏ నష్టమునకు బాధ్యత నంగీకరించకూడదు. నగదు చెల్లించగల సభ్యులకు గాని లేదా అందు నిమిత్తమైన సంఘము అప్పు ఇవ్వగలిగిన సభ్యులకుగాని కావలసినంతవరకే సరుకులు కొనవలెను. రిజిస్ట్రారు నిర్ణయించు నమూనాల ప్రకారము ఈ వ్యవహారములను చూపు లెక్కలు వ్రాయవలెను. ఈ కొనుగోలు వ్యాపార విషయమై రిజిస్ట్రారు అనుమతికి లోబడి మేనేజింగు కమిటీవారు ఉప నిధులను రూపొందించవలెను.

2. సభ్యులలో ఎవరైనను కోరిన వారియొక్క తయారు వస్తువుల ఉమ్మడి అమ్మకమును ఏర్పాటు చేయుటకు మేనేజింగు కమిటీవారికి అధికారము కలదు. కాని ఇట్టి విక్రయములను నిర్వహించుటలో డైరెక్టర్ల బోర్డు/మేనేజింగు కమిటీ వారు సభ్యుల తరపున ఏజంటుగా వ్యవహరించవలసినదేగాని, సంభవించే నష్టమునకు బాధ్యత వహించకూడదు.

**57. లాభముల పంపిణీ :**

**ఎ 1) విధ్యానిధి :**

సంఘము ప్రతి సంవత్సరము స్థూల లాబము లేక స్థూల ఆధాయములోని ఒక శాతాన్ని గరిష్ట పరిమితి రూ. 10వేల వరకు విధ్యానిధికి జమచేయవలెను. దానిలో 30 శాతం ప్రతి సంవత్సరం ఆడిట్ నివేదిక అందిన 30 రోజులులోగా లేదా అక్టోబరు 31 వ తేదీలోగా ఏది మందువచ్చునో ఆ సమయములోగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కు చెల్లించవలెను. మిగతా 70 శాతంలో 50 శాతం సభ్యుల విద్యకు మరియు 20 శాతము అధ్యక్షులు మరియు సిబ్బంది శిక్షణకు వినియోగించవలెను. ఇట్టి విద్యానిధి ఆడిటు రిపోర్టు ప్రకారముగాని లేదా అనామతు లెక్కలను బట్టిగాని ఏర్పాటు చేయాలి. అటువంటివి లేనప్పుడు గత సంవత్సరపు లెక్కలను బట్టి ఏర్పాటు చేయాలి.

**2. పరిపాలన మరియు కంటిన్‌జెంట్ నిధి :**

సంఘము గత సంవత్సరపు ఆర్థిక నివేధికల ప్రకారము స్థూలలాభంలో 30 శాతం మించకుండా లేదా నిర్వహణ మూలధనంలో రెండు శాతం ఇందులో ఏది తక్కువైతే ఆ మొత్తమును ఉద్యోగుల జీతభత్యములు మరియు కంటిన్‌జెన్సీల కొరకు "పరిపాలన మరియు కంటిన్‌జెంట్‌నిధికి" జమచేయవలెను.

బి. చీఫ్ ఆడిటరు గారు లేదా ఆయనచే అధికారము పొందిన ఎవరేని వ్యక్తిచేగాని ప్రకటింపబడి జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికేట్‌లో వచ్చిన నికర లాభములను ఈ దిగువ చూపిన విధంగా పంపిణీ చేయవలెను.

1. నికర లాభములో 25 శాతమునకు తగ్గకుండా క్షేమనిధికి జమచేయవలెను.
2. నికర లాభములలో 5 శాతమునకు తగ్గకుండా 10 శాతము వరకు పారుబాకీల నిధికి జమచేయవలెను.
3. నికర లాభములో 10 శాతము మించకుండ సాముదాయక ప్రయోజననిధికి జమకట్టవలెను. ఈ మొత్తమును ఆంధ్రప్రదేశ్ హిందూమత సంస్థల దేవాదాయ చట్టము 1987 లోని సెక్షన్-2 లో నిర్దేశించిన ఉద్దేశ్యములకు వినియోగించవలెను.
4. నికర లాభములో 15 శాతముకు తక్కువగాని మొత్తమును సభ్యులకు డివిడెండ్లుగా పంచవలెను.
5. నికర లాభములో 25 శాతము మించని మొత్తమును మహాజన సభచే నిర్ణయింపబడిన మేరకు సంఘమునకు అప్పగించబడిన తయారువస్తువు యొక్క విలువను లేక సంపాదించిన వేతనములననుసరించి సభ్యులకు ప్రతిఫలముగా చెల్లించవచ్చును.
6. నికర లాభములో 10 శాతమునకు మించని మొత్తమును మహాజన సభ వారి నిర్ణయానుసారము భవననిధికి జమచేయవచ్చు.
7. మహాజన సభ పాలకవర్గము సిఫారసుపై సంఘ సిబ్బందికి ఒక నెల జీతము మొత్తమునకు మించకుండా బోనస్ చెల్లించవచ్చు.
8. ఇంకను పంపిణీకాక మిగిలియున్న లాభమును సంఘ క్షేమనిధికి జమచేయవలెను.

**58. రిజర్వు నిధి :**

i) రిజర్వు నిధి అంతయు సంఘమునకు చెందిన సొమ్ము, తలవని తలంపుగ సంభవించు నష్టములను భర్తీ చేయుటకై ఇది ఏర్పాటుచేయబడినది. ఏ సభ్యునకు గాని ఇందులో వాటా కోరు అధికారము లేదు.

ii) 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7 వ చట్టము యొక్క 46 విభాగములో వివరింపబడిన ఒకటి లేక పెక్కు విధానముల ప్రకారమే తప్ప, రిజర్వునిధి తదితర విధముగా పెట్టుబడి పెట్టుటగాని, డిపాజిటు చేయుటగాని చేయరాదు. అయితే సంఘము ముందుగా రిజిస్ట్రారు అనుమతి పొంది సంఘము యొక్క రిజర్వు నిధి మొత్తమంతయు లేదా అందులో కొంత భాగమును సంఘము యొక్క వ్యాపారమునకు వినియోగించవచ్చును.

iii) సంఘము ఎత్తివేయునప్పుడు దాని నిబంధనల ప్రకారం కూడా పెట్టుబడి యుండు రిజర్వునిధి, తదితర నిధులను, క్రింద తెలియపరచిన ప్రకారం లిక్విడేటరుచే సంఘము యొక్క ఆస్తులనుండి సంఘము యొక్క అప్పులు చెల్లించబడిన తరువాత ఇంకను చెల్లింపబడక నిలిచియున్న సంఘముయొక్క అప్పులు ఏమైన ఉండిన యెడల వాటిని చెల్లించుటకు వర్తిపజేయబడవలెను.

ఎ. సంఘము యొక్క అప్పులు

బి. సభ్యులు చెల్లించియుండు వాటాలను వాపసు చేయుటకు.

సి. సంఘము ఎత్తివేయబడిన తేదీనాటికి, సభ్యులు చెల్లించియుండు వాటాధనంపై డివిడెండుకు సంబంధించిన ఏదేని క్లెయిము.

**59. ఇతరములు :**

ఒక నిబంధనలో సవరణ లేదా మార్పు లేదా ఒక నిబంధనను రద్దు చేయుటకు లేదా నూతన నిబంధన యొక్క ఏర్పాటు సర్వసభ్య సమావేశములో తప్ప ఇతరముగా చేయబడకూడదు. మరియు ఈ మార్పునకు ఆ సమావేశములో హాజరైన సభ్యులలో ఎక్కువమంది ఓటు వేసిననే తప్ప అంగీకరింపబడిన దానిగా భావింపబడరాదు మరియు ఈ మార్పు రిజిస్ట్రారు అనుమతి పొందనిదే అమలులో పెట్టడానికి వీలులేదు. అట్టి సవరణ అది చేయబడిన సమావేశము తేదీ నుండి 30 దినముల లోపల రిజిస్ట్రేషను నిమిత్తము రిజిస్ట్రారుకు పంపవలెను.

అయితే, ఒక సంఘము యొక్క నిబంధనావళికి సవరణ చేయుట, అట్టి సంఘము యొక్క లేక సహకార ఉద్యమం యొక్క ప్రయోజనముల దృష్ట్యా అవసరమని లేక వాంఛనీయమని రిజిస్ట్రారు అభిప్రాయపడిన సందర్భములో ఆయన ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల నియమావళిలో నిర్ణయింపబడిన పద్ధతిననుసరించి ఏదేని సవరణను చేయవలసినందిగా సంఘమును కోరవచ్చును. రిజిస్ట్రారు నిర్దిష్టపరచిన గడువులోపల, ఆ విధముగా సంఘము అట్టి సవరణ చేయకపోయిన పక్షములో రిజిస్ట్రారు అట్టి సంఘము విన్నవించుకొనుటకు ఒక అవకాశమిచ్చిన మీదట సవరణలు రిజిస్టరు చేసి, తాను సంతకమం చేసిన సర్టిఫికేటుతో సహా సవరణ ప్రతినొకదానిని సంఘమునకు రిజిష్టరు పోస్టుద్వారా పంపవలెను. సవరణ తగిన విధముగా రిజిష్టరయిందనుటకు అట్టి సర్టిఫికేట్టు సాక్ష్యముగా నుండవలెను. అట్టి సవరణ, సంఘము ఏదేని నిబంధనావళిని చేసిన సవరణ విధముగానే అమలు కలిగియుండవలెను.

**60.** 1. సంఘము 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల 7 వ చట్టము 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘమున నియమావళి ప్రతి నొకదానిని సంఘపు నిబంధనావళిని సదః పూర్వము ఆడిటు చేయడిన వార్షిక బ్యాలన్సు షీటును, లాభనష్టముల పద్దును సభ్యుని జాబితాను, కమిటీ జాబితాను, సంఘ సభ్యులందరు సంఘ రిజిష్టరైన కార్యాలయములో సబబైన అన్ని వేళలయందును తనిఖీ చేయుటకై ఉచితముగా ఉంచవలెను. ప్రతి సభ్యుడు తనకు సంబంధించిన లావాదేవీలు వ్రాసియుంచిన పుస్తకములు రికార్డు భాగములను తనిఖీ చేయుటకు కూడా సంఘము అనుమతించవలెను.

2. నిర్ణయించిన రుసుములను చెల్లించి సభ్యుడు లిఖితపూర్వకముగా కోరినమీదట, పైనిబంధనలో తెలిపిన ఏవైనా పత్రముల ప్రతిని లేదా సంఘముతో సభ్యునకు గల లావాదేవీల సంక్షిప్తులను అట్టి రుసుమును చెల్లించిన తేదీనుండి ముప్పది రోజులలోగా సంఘము ఆయనకు ఇవ్వవలెను.

**61.** సంఘము, తనయొక్క వ్యాపారము నిమిత్తము ఉద్దేశింపబడిన సంఘ ఆవరణనుగాని లేదా అందలి ఒక విభాగమునుగాని తన వ్యాపారముకేతప్ప తదితర వ్యాపారమునకు గాని, లేక సహకారేతర పనులకుగాని వినియోగించరాదు లేదా ఉపయోగించుటకు అనమతించరాదు.

**62.** ఒక సభ్యునికి లేదా గత సభ్యునికి లేదా మరణించిన సభ్యుని ఎస్టేటుకు ఆ సభ్యుడు సంఘమునకు చెల్లించవలసిన ఏదైన ఋణము లేదా యితర మొత్తము విషయములో చెల్లింపదగియుండు మూలధనము, డిపాజిట్లు, లేదా తదితర మొత్తము చెల్లింపుపై అట్టి సభ్యునికి జమకట్టబడు లేదా చెల్లింపదగియుండు ఏదైన మొత్తము విడుదల చేయవచ్చును.

**63. రిజిస్ట్రారుకు పంపవలసిన నివేధికలు :**

i) రిజిస్ట్రార్‌చే నిర్ణయింపబడినట్టి నమూనాలో సంఘము ఈ క్రింది స్టేటుమెంట్లను తయారుచేయవలెను.

ఎ. ఆ సంవత్సరము తాలూకు జమాఖర్చుల స్టేటుమెంటు

బి. లాభనష్టముల ఖాతా

సి. ఆస్తి అప్పులను చూపు బ్యాలెన్సు షీటు మరియు

డి. రిజిస్ట్రారు వారిచే అప్పుడప్పుడు నిర్ణయింపబడిన ఇతర స్టేట్‌మెంట్.

ఈ స్టేట్‌మెంట్లను మార్చి నెల 31 వ తేదీవరకు తయారుచేసిన మార్చి నెల 31 వ తేదీ ఆఖరుకు సహకార సంవత్సరము ముగిసిన పదిహేను దినముల లోగా ప్రతియొక్క స్టేట్‌మెంటు ప్రతిని రిజిస్ట్రారుకు పంపవలెను.

**64. వివాదములు :**

సంఘమునందు ఏర్పడు ఏదేని వివాదము చట్టములో చెప్పబడిన రీతిలో పరిష్కరించుటకు పాలకవర్గము చర్యలు చేపట్టవలయును.

**65**. సంఘమునకు చెందిన పైకము లేక ఆస్తి అపహరించబడిన లేక యితర విధముగా పోగొట్టబడి దానిని తిరిగి సేకరించుట సాధ్యముగాని యెడల రిజిస్ట్రారు వారియొక్క ఉత్తరువు పొందిన తరువాత సంఘపు సర్వసభ్య మండలి వారు సదరు పైకమును లేదా ఆస్తి విలువను వదలి(సంఘము యొక్క నష్టపు లెక్కలలో నమోదు) చేయవచ్చును.

**66.** ఈ సంఘముయొక్క మరియు ఈ సంఘము అనుబంధీకరింపబడిన కేంద్ర సంస్థ యొక్కయు నిబంధనావళిలో పరస్పర విరుద్ధము ఏర్పడినప్పుడు, కేంద్ర సంస్థ నిబంధనావళియే అమలు కాబడును.

**67.** ఒక సంఘముచే తన నిబంధనావళిలో సమ్మేళనములను ఏర్పాటు చేయుటకు అధికారము కలిగియుండి ఆ సంఘముచే ఏర్పాటుచేయబడినదై యుండననే తప్ప ఏ సహకార సమ్మేళనమునకు గాని ఇవ్వరాదు.

**68.** ఏదేని సొమ్ము సంఘము యివ్వవలసినదిగా వున్నప్పుడు మరియు సదరు సొమ్మును భారత కాలదోష చట్టములోని నిర్దేశింపబడిన కాలపరిమితిలోగా క్లెయిము చేయునప్పుదు; సదరు సొమ్మును సంఘము యొక్క రిజర్వు నిధికి చేర్చవలెను.

**69. ఆడిట్ :**

i) రిజిస్ట్రారుచే నిర్ణయింపబడినట్టి నమూనాలో సంఘము ఈ క్రింది స్టేటుమెంట్లను తయారుచేసి చీఫ్ ఆడిటరు లేదా ఆయనచే అధికారము పొందిన వ్యక్తికి ఆడిటు నిమిత్తము సమర్పించవలెను.

ఎ. ఆ సంవత్సరము తాలూకు జమా ఖర్చుల స్టేటుమెంటు

బి. వర్తకపు ఖాతా

సి. లాభనష్టముల ఖాతా

డి. ఆస్తి అప్పుల ఖాతా

ఇ. రిజిస్ట్రారు వారిచే అప్పుడప్పుడు నిర్ణయింపబడిన ఇతర స్టేట్‌మెంటు

ఈ స్టేట్‌మెంట్లను మార్చి 31 తేదీవరకు తయారుచేసి మార్చి 31 తో అంతమయ్యే సహకార సంవత్సరము ముగిసిన మూడు నెలలలోపు చీఫ్ ఆడిటరు లేదా ఆయనచే అధికారము ఇవ్వబడిన వ్యక్తికి సమర్పించవలెను. బాధ్యత పాలకవర్గంపై కలదు.

ii) ఈ స్టేట్‌మెంట్లను చీఫ్ ఆడిటరుగాని ఆయనచే అధికారము పొందబడిన ఏ వ్యక్తిగాని సరిచూసి తన ఆడిటు సర్టిఫికేట్టును జారీ చేసిన తరువాత ఆయనచే నిర్ణయింపబడిన నమూనాలో వారు ఉత్తర్వు చేయు స్టేటుమెంటును వారు నిర్ణయించు విధముగా సంఘము ప్రచురణ చేయవలెను.

# చేనేత పారిశ్రామికుల సహకార సంఘము

# ఉప నిబంధనావళి

**The Model Bye Laws of the Weaver's Coop. Societies**

1. సంఘముపేరు, నెంబరు, మరియు చిరునామా :

2. రిజిస్ట్రేషన్ చేయబడిన తేదీ :

3. సంఘము పని ప్రారంభించిన తేదీ :

4. బ్యాంకుకు అనుబంధము చేయబడిన తేదీ మరియు బ్యాంకు పేరు :

5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్‌కు అనుబంధము చేయబడిన తేదీ :

6. యితర సంస్థలలో అనుబంధము అయిన యెడల ఆ సంస్థల పేరు అయిన తేదీల :

7. సంఘ వ్యవహారిక విస్తీర్ణము :

---


ముద్రణ :

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ లి.,**

గన్‌ఫౌండ్రి, హైదరాబాద్ – 500 001 ఫోన్ నెం. 23234148